కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 2, జులై 2026 | 16 పేజీలు





మేడిగడ్డ నీటిని తరలించకపోవడం

ధర్నాకు దిగిన మాజీ మంత్రి హరీశ్ రావు

2లో

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో భాగంగా నేతలు ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఓ పంక్షన్ హాల్ వేదికగా జరిగిన ఈ సమావేశానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మాజీ మంత్రి గంగుల కమలాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో క్షేత్రస్థాయి కార్యకర్తలకు హరీష్ రావు దిశానిర్దేశం చేశారు. కరీంనగర్‌తో పార్టీకి ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా హరీశ్‌రావు గుర్తుచేశారు.



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

వేగంగా పూర్తి చేసుకోవాలి

ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 33 వార్డులో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు.

2లో

లక్ష్యాల సాధనలో

తడబాటు

చతికిల పడుతున్న రామగుండం ఏరియా ఉత్పత్తి పతనంతో సింగరేణి పనితీరుపై తీవ్ర ప్రశ్నలు ఉత్పత్తి అంచనాలు ఒకలా.. వాస్తవాలు మరోలా

2లో



గోదావరిఖని ,ప్రభాతవార్త: సింగరేణి రామగుండం ఏరియాలో బొగ్గు ఉత్పత్తి గణాంకాలు మరోసారి తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. భారీ లక్ష్యాలు నిర్దేశించినప్పటికీ వాటిని చేరుకోవడంలో కొనసాగుతున్న వైఫల్యం సంస్థ పనితీరుపై సందేహాలు రేకెత్తిస్తోంది. జూన్ నెలకు 3 లక్షల 70 వేల 500 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించగా, వాస్తవ ఉత్పత్తి సుమారు 2 లక్షల 36 వేల టన్నులకే పరిమితమైనట్లు సమాచారం. ఈ వ్యత్యాసం కేవలం గణాంకాల సమస్యగా కాకుండా, ప్రణాళికా అమలులోపాల ప్రతిబింబంగా కనిపిస్తోంది. లక్ష్యాలు ప్రతి నెల పెరుగుతున్నప్పటికీ, వాటికి అనుగుణంగా క్షేత్రస్థాయి పనితీరు మెరుగవకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఉత్పత్తి తగ్గుదల కొనసాగితే రాబోయే నెలల్లో పరిస్థితి మరింత క్లిష్టమవుతుం దన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

షార్ట్ సర్క్యూట్‌తో ఎలక్ట్రిక్ బస్సు దగ్ధం



2లో

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కరీంనగర్ బస్టాండ్ రెండో డిపోలో బుధవారం ఉదయం షార్ట్ సర్క్యూట్ తో ఓ ఎలక్ట్రిక్ బస్సు దగ్ధమైంది. చార్జింగ్ పా యింట్ వద్ద బస్సుకు చార్జింగ్ పెట్టే సమయంలో బ్యాటరీల వద్ద ఒక్కసారిగా మంటలు చెలరే గాయి. వెంటనే బస్సు మొత్తం మంటలు వ్యాపించి ఎలక్ట్రిక్ బస్సు పూర్తిగా దగ్ధమైంది.

లక్ష్యాల సాధనలో తడబాటు

చతికిల పడుతున్న రామగుండం ఏరియా
ఉత్పత్తి పతనంతో సింగరేణి పనితీరుపై తీవ్ర ప్రశ్నలు
ఉత్పత్తి అంచనాలు ఒకలా.. వాస్తవాలు మరోలా

గోదావరిఖని ,ప్రభాతవార్త: సింగరేణి రామగుండం ఏరియాలో బొగ్గు ఉత్పత్తి గణాంకాలు మరోసారి తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. భారీ లక్ష్యాలు నిర్దేశించినప్పటికీ వాటిని చేరుకోవడంలో కొనసాగుతున్న వైఫల్యం సంస్థ పనితీరుపై సందేహాలు రేకెత్తిస్తోంది. జూన్ నెలకు 3 లక్షల 70 వేల 500 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించగా, వాస్తవ ఉత్పత్తి సుమారు 2 లక్షల 36 వేల టన్నులకే పరిమితమైనట్లు సమాచారం. ఈ వ్యత్యాసం కేవలం గణాంకాల సమస్యగా కాకుండా, ప్రణాళికా అమలు లోపాల ప్రతిబింబంగా కనిపిస్తోంది. లక్ష్యాలు ప్రతి నెల పెరుగుతున్నప్పటికీ, వాటికి అనుగుణంగా క్షేత్రస్థాయి పనితీరు మెరుగవకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఉత్పత్తి తగ్గుదల కొనసాగితే రాబోయే నెలల్లో పరిస్థితి మరింత క్లిష్టమవుతుందన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

షిఫ్ట్ నిర్వహణలో గందరగోళం – యంత్రాల వినియోగంపై ప్రశ్నలు

రామగుండం ఏరియాలో ఉత్పత్తి తగ్గుదలకు ప్రధాన కారణంగా షిఫ్ట్ నిర్వహణ లోపాలు, యంత్రాల వినియోగంలో సమన్వయ సమస్యలు గుర్తించబడుతున్నాయి. ప్రణాళికాబద్ధంగా పని చేయాల్సిన క్షేత్రస్థాయిలో అనేక విఘాతం ఎదురవుతుండటంతో ఉత్పత్తి సామర్థం పూర్తిగా వినియోగంలోకి రాలేదని కార్మిక వర్గాల్లో చర్చ జరుగుతోంది. యంత్రాలు అందుబాటులో ఉన్నప్పటికీ వాటి వినియోగంలో సమర్థత తగ్గిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. బ్లాస్టింగ్, లోడింగ్, ట్రాన్స్‌పోర్ట్ విభాగాల మధ్య సమన్వయం సరిగా లేకపోవడం వల్ల ఉత్పత్తి ప్రక్రియ దెబ్బతింటోందన్న అభిప్రాయాలు బలపడుతున్నాయి. పని ఒత్తిడి ఉన్నప్పటికీ ఫలితాలు కనబడకపోవడం క్షేత్రస్థాయిలో అసంతృప్తిని పెంచుతోంది.

ఓసిపి-5లోనూ అదే పరిస్థితి – ఓబీ పనుల్లో అసమతుల్య

ఓసిపి-5 ప్రాజెక్టు పనితీరు కూడా ఆశించిన స్థాయిలో లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. జూన్ నెలకు 15 లక్షల 70 వేల క్యూబిక్ మీటర్ల ఓవర్‌బర్డెన్ (మట్టి తొలగింపు) లక్ష్యంగా నిర్ణయించగా, సుమారు 21 లక్షల క్యూబిక్ మీటర్ల వరకు పనులు జరిగినట్లు తెలుస్తోంది. అయితే ఈ పెరుగుదల బొగ్గు ఉత్పత్తి పెరుగుదలలో ప్రతిఫలించకపోవడం గమనార్హం. ఓబీ పనులు అధికంగా జరిగినప్పటికీ ఉత్పత్తి తగ్గడం ప్రణాళిక అమలులో అసమతుల్యతను సూచిస్తోంది. ఈ వ్యత్యాసం కేవలం గణాంక సమస్య కాకుండా, నిర్వహణలో ఉన్న లోపాలను స్పష్టంగా బయట పెడుతోందని పరిశీలకులు భావిస్తున్నారు. ఖర్చు, శ్రమ పెరుగుతున్నప్పటికీ ఫలితం తక్కువగా ఉండటం వ్యవస్థ సామర్థంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

నిర్వహణపై పెరుగుతున్న విమర్శలు – కార్మిక వర్గాల్లో అసంతృప్తి

లక్ష్యాలు భారీగా నిర్ణయించబడుతున్నప్పటికీ వాటిని చేరుకునే దిశలో సరైన పర్యవేక్షణ లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. క్షేత్రస్థాయి సమన్వయం బలహీనంగా ఉండటం వల్ల ఉత్పత్తి వ్యవస్థ ప్రభావితమవుతోందన్న విమర్శలు కార్మిక వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. పనితీరు మెరుగుపడాల్సిన సమయంలో గణాంకాలు వెనుకబడటం పట్ల అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఉత్పత్తి తగ్గుదల కొనసాగితే సంస్థపై ఆర్థిక ఒత్తిడి పెరగడమే కాకుండా, భవిష్యత్ లక్ష్యాల సాధన కూడా కష్టతరమవుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

సమీక్ష అవసరం – కానీ చర్యలు ఎక్కడ?

ప్రస్తుత పరిస్థితుల్లో రామగుండం ఏరియాలో సమగ్ర సమీక్ష అత్యవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఉత్పత్తి తగ్గుదలకు కారణమైన సాంకేతిక, నిర్వహణ లోపాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడుతున్నారు. అయితే, కేవలం సమీక్షలకే పరిమితమవకుండా క్షేత్రస్థాయిలో మార్పులు తీసుకురాకపోతే పరిస్థితి మారదన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. సింగరేణి వంటి కీలక సంస్థలో ఉత్పత్తి తగ్గుదల కొనసాగడం కేవలం ఆర్థిక సమస్య మాత్రమే కాకుండా, వ్యవస్థ పనితీరుపై పెద్ద ప్రశ్నగా మారుతోందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.





మేడిగడ్డ నీటిని తరలించకపోవడం దుర్మార్గం.. మాజీ మంత్రి హరీశ్‌రావు

కేసులకు భయపడేది లేదు.. : ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో భాగంగా నేతలు ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఓ పంక్షన్ హాల్ వేదికగా జరిగిన ఈ సమావేశానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో క్షేత్రస్థాయి కార్యకర్తలకు హరీష్ రావు దిశానిర్దేశం చేశారు. కరీంనగర్‌తో పార్టీకి ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా హరీశ్‌రావు గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమంలో కరీంనగర్ కీలక పాత్ర పోషించిందన్నారు. కేసీఆర్ ఎంపీకీ రెండుసార్లు రాజీనామా చేసి గెలుపొందిన గడ్డ ఇది అన్నారు. అటువంటి చోట కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆయన ధ్వజమెత్తారు. మేడిగడ్డ నుండి నీటిని తరలించే అవకాశం ఉన్నా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బురద రాజకీయాల కోసం నీటిని నిలిపివేసిందనీ ఆరోపించారు. కేసీఆర్ దూరదృష్టితో కాళేశ్వరాన్ని నిర్మించి నీళ్లు ఇచ్చారన్నారు. ఇప్పుడు ఆ నీటి కష్టాలను మళ్ళీ చూస్తున్నామని తెలిపారు.. రైతులకు ఏమీ చేయని కాంగ్రెస్, కేసీఆర్‌పై నోరు పారేసుకోవడం సరికాదన్నారు. బిఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలనీ రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై హరీశ్‌రావు కీలక సూచనలు చేశారు. ప్రతి 20 ఏళ్లకు ఒకసారి జరిగే ఈ ప్రక్రియలో బిఎల్ఏలు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓట్లు గల్లంతు కాకుండా క్షేత్రస్థాయిలో నిఘా వేయాలని ఆదేశించారు. పశ్చిమ బెంగాల్ ఉదంతాలను ఉదహరిస్తూ, నిర్లక్ష్యం వహిస్తే అర్హులు ఓటు హక్కునే కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అనంతరం మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు..తనని నాలుగుసార్లు గెలిపించిన కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తు, కృతజ్ఞతలు తెలియజేసారు. కాంగ్రెస్ పాలనలో కరీంనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. పట్టపగలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయలేదు కానీ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించిన తనపై క్రిమినల్ కేసులు నమోదు చేసారని తెలిపారు. ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదన్నారు. కేసులకు ఎవరూ భయపడకండి,బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే ఈ అక్రమ కేసులను ఎత్తివేస్తాం అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,మాజీ ఎమ్మెల్యేలు సుంకే రవిశంకర్, రసమయి బాలకిషన్, మాజీ టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, ఎర్రోళ్ల శ్రీనివాస్, తుల ఉమ,పార్టీ జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణారావు, పొన్నం అనిల్ కుమార్ గౌడ్, సర్దార్ రవీందర్ సింగ్, చల్ల హరిశంకర్,తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేసుకోవాలి

ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి
జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 33 వార్డులో నాగుల లక్ష్మీ లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో ఇండ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించి హౌసింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికైన లబ్ధిదారులు ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఇండ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. కూలీలను, ఇంటి నిర్మాణానికి కావలసిన మెటీరియల్ ను అందుబాటులో పెట్టుకొని పనుల్లో వేగం పెంచాలని తెలిపారు. హౌసింగ్ అధికారులు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఈ సాజిద్, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.



చింతలపల్లి రైల్వే గేట్ వద్ద భారీగా గంజాయి స్వాధీనం

యూపీకి చెందిన నిందితుడు అరెస్ట్
రూ. 4.70 లక్షల విలువైన 9.418 కిలోల డ్రై గంజాయి సీజ్
టెక్స్‌టైల్ పార్క్ కార్మికులే లక్ష్యంగా విక్రయాలు
సంగెం పోలీసుల ఘనత.. ఎస్పై వంశీకృష్ణకు అభినందనల వెల్లువ

సంగెం, జూలై 1, ప్రభాతవార్త : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మాదకద్రవ్యాల నిర్మూలనే ధ్యేయంగా పోలీసులు జరిపిన తనిఖీల్లో భారీగా గంజాయి పట్టుబడింది. సంగెం పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతలపల్లి రైల్వే గేట్ వద్ద రూ. 4,70,900 విలువచేసే 9.418 కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకుని, ఒక అంతర్రాష్ట్ర నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం...వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సంగెం పోలీసులు బుధవారం మధ్యాహ్నం చింతలపల్లి రైల్వే గేట్ వద్ద ముమ్మర వాహన తనిఖీలు, పెట్రోలింగ్ చేపట్టారు. ఈ క్రమంలో రెండు బ్యాగులతో అనుమా నాస్పదంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని సంగెం ఎస్.ఐ. కె. వంశీ కృష్ణ తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారు. ఆ బ్యాగులను తనిఖీ చేయగా.. 10 ప్యాకెట్లలో ప్యాక్ చేసి ఉన్న 9.418 కిలోల డ్రై గంజాయి బయటపడింది. గంజాయితో పాటు అతని వద్ద నుంచి ఒక శాంసంగ్ మొబైల్ ఫోన్, రూ. 530లు నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన షోయబ్ ఖాన్ (34) గా గుర్తింపు పొందాడో. మరో వ్యక్తి నుంచి తక్కువ ధరకు గంజాయిని సేకరించి, వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ పరిసర ప్రాంతాల్లో పనిచేస్తున్న వలస కార్మికులకు అధిక ధరలకు విక్రయించేందుకు ఇక్కడికి తీసుకువచ్చినట్లు నిందితుడు ఒప్పేసుకున్నాడు. ఈ ఘటనపై సంగెం పోలీస్ స్టేషన్‌లో ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేశారు. పర్వతగిరి సీఐ రాజగోపాల్ ఈ కేసుకు దర్యాప్తు అధికారిగా వ్యవహరిస్తున్నారు. ఈ డ్రగ్స్ నెట్‌వర్క్‌తో సంబంధం ఉన్న మిగతా నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించినట్లు పోలీసులు తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి గంజాయి ముఠా గుట్టు రట్టు చేసిన ఎస్ఐ వంశీకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ బాబు, కానిస్టేబుళ్లు శ్రవణ్, నవీన్, పాషా, వీరన్న, రాజులను మామునూరు ఏసిపి ఎన్. వెంకటేష్ ప్రత్యేకంగా అభినందించారు. మాదకద్రవ్య ల రవాణా, విక్రయాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని వరంగల్ పోలీస్ కమిషనరేట్ వర్గాలు ప్రజలకు విజ్ఞప్తి చేశాయి.

షార్ట్ సర్క్యూట్ తో ఎలక్ట్రిక్ బస్సు దగ్ధం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ బస్టాండ్ రెండో డిపోలో బుధవారం ఉదయం షార్ట్ సర్క్యూట్ తో ఓ ఎలక్ట్రిక్ బస్సు దగ్ధమైంది. చార్జింగ్ పా యింట్ వద్ద బస్సుకు చార్జింగ్ పెట్టే సమయంలో బ్యాటరీల వద్ద ఒక్కసారిగా మంటలు చెలరే గాయి. వెంటనే బస్సు మొత్తం మంటలు వ్యాపించి ఎలక్ట్రిక్ బస్సు పూర్తిగా దగ్ధమైంది. అందుబాటులో ఉ న్నడిపో మేనేజర్ ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. అయితే అప్పటికే ఎలక్ట్రిక్ బస్సు పూర్తిగా కాలిపోయింది. మంటలు అదుపు చేయడంతో పక్కనే ఉన్న మిగతా ఎలక్ట్రిక్ బస్సులకు ఎలాంటి నష్టం జరగలేదు. వారం రోజుల సమయంలోనే రెండు బస్సులు అన్ని ప్రమాదానికి గురవడంతో అప్రమత్తమైన అధికారులు ఎలక్ట్రిక్ బస్సులను నిలిపివేశారు. కంపెనీకి సంబంధించిన నిపుణులు తనిఖీలు చేసిన అనంతరం ఎలక్ట్రిక్ బస్సుల రవాణా కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భద్రతను కుదించారు

ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల పెద్దపల్లి జిల్లా జేఏసీ అధ్యక్షులు మొలుమూరి శేఖర్

పెద్దపల్లి అంబేద్కర్ చౌరస్తాలో నిరసన ప్రదర్శన, ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం



పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ భద్రతను కుదించారు అని ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల పెద్దపల్లి జిల్లా జేఏసీ అధ్యక్షులు మొలుమూరి శేఖర్ ఆరోపించారు. బుధవారం పెద్దపల్లి అంబేద్కర్ చౌరస్తాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాంట్రాక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన చేపట్టారు. అనంతరం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఐ పీ ఎస్ అధికారి, బీ ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆరఎస్ ప్రవీణ్ కుమార్‌కు కల్పిస్తున్న భద్రతను తగ్గించడం రాజకీయ కక్షసాధింపులో భాగమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుంచుతున్నందుకే ఆయనను లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కలిసి ప్రణాళికాబద్ధంగా ప్రవీణ్ కుమార్‌ను రాజకీయంగా ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ అక్రమాలు, మైనింగ్ వ్యవహారాలు, ప్రజా సమస్యలపై ప్రవీణ్ కుమార్ నిరంతరం ప్రశ్నిస్తున్నందుకే ఆయనపై కక్షగట్టారని పేర్కొన్నారు. 26 సంవత్సరాలు పోలీసు అధికారిగా దేశానికి సేవలందించిన ఆయన, గురుకుల విద్యాసంస్థల కార్యదర్శిగా వేలాది మంది పేద విద్యార్థులను డాక్టర్లు, ఇంజినీర్లు, పైలట్లు, శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దిన దూరదృష్టి కలిగిన అధికారిగా గుర్తింపు పొందారని కొనియాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసు, ఫార్ములా ఈ వ్యవహారం, ఫోక్స్ కాన్ కేసు వంటి అంశాల్లో ప్రభుత్వం విమర్శలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రజల దృష్టి మళ్లించేందుకే ప్రవీణ్ కుమార్ భద్రతను తగ్గించే చర్యలకు పాల్పడిందని ఆరోపించారు. రాజ్యాంగబద్ధంగా ఆయనకు కల్పించాల్సిన భద్రతను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ నాయకుడిపై ప్రభుత్వం వివక్ష చూపుతున్న భావన ప్రజల్లో కలుగుతోందని పేర్కొంటూ, ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని పునఃసమీక్షి ంచాలని కోరారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్వూరి నర్సయ్య, అరికిళ్ల ప్రసాద్, రవీందర్, నిరంజన్, మొలుమూరి వంశీ, నిఖిల్, అసంపల్లి రాకేష్, తిరుపతి, సదయ్య, సతీష్, శ్రీకాంత్, రాజేష్, పోచం, మురళి పాల్గొన్నారు.

రామగుండం ఏరియా ఆస్పత్రిలో జూలై 5న సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం

ఓజోన్ ఆస్పత్రి నిపుణులచే వైద్య సేవలుగుండె, నరాలు, కిడ్నీ, మూత్రపిండాల వ్యాధులకు పరీక్షలు



గోదావరిఖని ప్రభాతవార్త:సింగరేణి రామగుండం ఏరియా ఆస్పత్రిలో జూలై 5 (ఆదివారం) ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు హైదరాబాద్ కొత్తపేటలోని ఓజోన్ ఆస్పత్రికి చెందిన సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణుల ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఏరియా1 ప్రజా సంబంధాల విభాగం తెలిపింది.శిబిరంలో గుండె సంబంధిత వ్యాధులు (కార్డియాలజీ), నరాల సంబంధిత వ్యాధులు (న్యూరాలజీ), మూత్రపిండాల శస్త్రచికిత్స (యూరాలజీ), కిడ్నీ సంబంధిత వ్యాధులు (నెఫ్రాలజీ) తదితర విభాగాలకు చెందిన నిపుణులు వైద్య సేవలు అందించనున్నారు.శిబిరంలో పాల్గొనదలచిన వారు జూలై 1 నుంచి జూలై 4 సాయంత్రం 4 గంటలలోపు రామగుండం ఏరియా ఆస్పత్రిలో తమ ఆస్పత్రి పుస్తకంతో ముందస్తుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ముందుగా నమోదు చేసుకున్న వారికి మాత్రమే శిబిరంలో వైద్య సేవలు అందిస్తామని అధికారులు తెలిపారు.రామగుండం ఏరియా1, ఏరియా2, ఏరియా3, ఏఎల్పీ ప్రాంతాల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో పాటు సీపీఆర్ఎంఎస్ఈ, సీపీఆర్ఎంఎస్ఎన్ఈ కార్డులు కలిగిన పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, వారి జీవిత భాగస్వాములు, అలాగే సింగరేణిలోని అన్ని గనులు, ఓసీపీలు, వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ప్రమాదవశాత్తు రైతు మృతి

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలము ఘనముక్కుల గ్రామానికి చెందిన కొంక నర్సయ్య (65) అనే రైతు ప్రమాద వశాత్తూ మృతి చెందినట్లు బుధవారం కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాల్లోకి వెళితే కు టుంబ సభ్యులు,పోలీసుల కథ నం ఘనముక్కుల గ్రామస్థుడైన మృతుడు సత్తయ్య వ్యవసాయం చేసుకొంటూ కుటుంబాన్ని పోషించేవాడని,బుధవారం వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి పనులు. ముగించుకొని 20 ఫీట్ల పైపును టవల్ తో భుజాన పెట్టుకొని కదలకుండా టవల్ తో బంధించగా,సైకిల్ పై కొంత దూరం వచ్చిన తర్వాత గాలి వేగంగా వీచడంతో పైపు ముందు భాగం నెలకు తగిలి కింద పడి పోవడంతో ,పైపు మెలికలు తిరగడంతో తువాల మెడకు బిగుసుకొని మృతిచెందినట్లు తెలిపారు. కాగా సంఘటన స్థలాన్ని జమ్మికుంట రూరల్ సీఐ పులి వెంకట్ తో కలిసి ఎస్సై సందర్శించారు. దీనిపై భార్య సత్తెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు

నలుగురు ప్రయాణికులకు తీవ్ర గాయాలు

తిమ్మాపూర్, ప్రభాతవార్త :

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రం లోని రాజీవ్ రహదారిపై బుధవారం ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సు లారీని ఢీకొట్టిన ఘటనలో నలుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆర్టీఏ కార్యాలయం లో ఫిట్ నెస్ పరీక్ష కోసం వెళ్తున్న లారీ రాజీవ్ రహదారి పై యూ టర్న్ తీసుకుంటున్న సమయంలో జగిత్యాల డిపో కు చెందిన ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సు వెనుక నుండి ఢీ కొట్టింది.ఈ ప్రమాదములో బస్సులో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాల య్యాయి. విషయం తెలుసుకున్న ఎల్ ఎం డీ పోలీసులు క్షేత గాత్రులను చికత్స కోసం అంబులెన్స్ లో కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదూ చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎల్ ఎం డి పోలీసులు తెలిపారు.

పెద్దపల్లి హనుమాన్ నగర్‌లో ఘోరం

భార్య చేతిలో భర్త దారుణ హత్య

వేధింపులు భరించలేకే ఘోరానికి ఒడిగట్టానన్న భార్య

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పెద్దపల్లి పోలీసులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి బస్టాండ్ సమీపంలోని హనుమాన్ నగర్‌లో బుధవారం భార్య చేతిలో భర్త దారుణంగా హత్యకు గురైన ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. గద్దల శ్రీనివాస్ అనే వ్యక్తిని అతని భార్య పుష్పలత గొడవ తీవ్రం కావడంతో హతమార్చింది. గత కొంతకాలంగా వీరిద్దరి మధ్య నిరంతరం ఆర్థికపరమైన వివాదాలు నడుస్తున్నట్లు సమాచారం. దీనికి తోడు శ్రీనివాస్ ప్రతిరోజూ విపరీతంగా మద్యం తాగి వచ్చి భార్య పుష్పలతను తీవ్రంగా హింసించేవాడని, ఆ వేధింపులు రోజురోజుకూ మితిమీరిపోవడంతో తట్టుకోలేకనే ఈ దారుణానికి పాల్పడినట్లు నిందితురాలు పోలీసుల ఎదుట ప్రాథమిక విచారణలో ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. మద్యం మత్తులో జరిగిన గొడవ కాస్తా చివరకు ప్రాణాలు తీసే వరకు వెళ్లింది. శ్రీనివాస్ రక్తపు మడుగులో పడి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే క్షేత్రస్థాయికి చేరుకుని పరిశీలించారు. అనంతరం శవాన్ని పోస్టుమార్టం పరీక్షల నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు పెద్దపల్లి సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్, కే నరేష్ తెలిపారు.

అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధిఖి పథకాన్నికై దరఖాస్తులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల జిల్లాలోని షెడ్యూల్డు కులాలకు చెందిన విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఖిఅంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధిఖి పథకం 2026 కింద దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి కె.రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 20 లక్షల స్కాలర్‌షిప్‌తో పాటు వీసా, విమాన ప్రయాణ ఖర్చులను కూడా ప్రభుత్వమే భరిస్తుందని ఆయన పేర్కొన్నారు.

నేరాలు-దారుణాలు

విద్యుత్ ఘాతంతో హెల్పర్‌కు తీవ్ర గాయాలు

విద్యుత్ శాఖ నిరక్ష్యమే కారణమని గ్రామస్తుల ఆరోపణ

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో విద్యుత్ స్తంభంపై పనిచేస్తున్న హెల్పర్ విద్యుత్ ఘాతానికి గురై తీవ్రంగా గాయపడి కరీంనగర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. గ్రామానికి చెందిన మెట్టు రవి (36) మంగళవారం సాయంత్రం విద్యుత్ దీపాలు బిగించడానికి విద్యుత్ స్తంభం పైకి ఎక్కాడు. ఈ క్రమంలో విద్యుత్ సరఫరా నిలిపి వేయకపోవడంతో ఒక్కసారిగా రవికి విద్యుత్ షాక్ తగిలి స్తంభం పై నుండి కిందపడి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న గ్రామస్తులు రవిని కరీంనగర్ ప్రైవేట్ హాస్పిటల్ తీసుకువెళ్లి వైద్యుల సమక్షంలో చికిత్స పొందుతున్నాడు. ఈ ప్రమాదానికి విద్యుత్ అధికారుల నిరక్ష్యమే కారణమని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా నిలిపివేయకుండా పనులు చేపట్టడం వల్లే ఈ ఘటన జరిగిందని విమర్శించారు. ఈ సంఘటనపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, ఉపసర్పంచ్ భద్రపు ప్రవళిక ప్రశాంత్ తెలిపారు. బాధ్యుల పైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

హత్యా యత్నం కేసులో అరెస్ట్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కొత్తపల్లి మండలం ఎలగందుల శివారులో యా క్సి డెంట్ చేసి హత్యా యత్నానికి పాల్పడిన నిందితుని పోలీసులు అరెస్టు చేశారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడుకి చెందిన వేదులాపురం శంకర్ తన బావమరిది కలికోట సంతోష్ కుమార్ల మధ్య స్థలం విషయంలో పాత గొడవలు జరుగు తున్నాయి. సోమవారం సంతోష్ అన్నదమ్ములకు చెందిన స్థలం పంపకాల విషయంలో శంకర్ ఎలగందులకు వచ్చాడు. పాత గొడవలను మనసులో పెట్టుకున్న సంతోష్ ద్విచక్ర వాహనంపై వెళ్తున్న శంకర్ ను కారుతో ఢీకొట్టగా గాయాలయ్యాయి. ఈ ఘటనపై బాధితుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు కేసులోని నిందితుడిని బుధవారం చింతకుంట ఎక్స్ రోడ్ వద్ద పట్టుకుని కోర్టులో హాజరుపరిచి రిమాండ్ కి పంపినట్లు ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లి గృహ ప్రవేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం, కన్నాపూర్ గ్రామాల్లో నూతన ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమాలు బుధవారం రోజున వైభవంగా జరిగాయి. అం తర్గాం గ్రామంలో బోనగిరి లక్ష్మి, శ్రీనివాస్ దంపతుల గృహ ప్రవేశానికి,అలాగే కన్నాపూర్ గ్రామానికి చెందిన మెరుగు శారద,సుధాకర్ దంపతుల ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రెండు గ్రామాల్లోని నూతన గృహస్థులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేస్తూ,వారికి సంప్రదాయబద్ధంగా చీరలను కానుకగా అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు నక్కల రవీందర్ రెడ్డి,నోముల శేఖర్,నారాయణ,రాజి రెడ్డి,మల్లారెడ్డి,శ్రీనివాస్, స్వామి రెడ్డి,మాజీ సర్పంచ్ సుధాకర్,నాయకులు మీస వేణు,ఉప సర్పంచ్ ప్రశాంత్,శరత్,నవీన్, రవి,శివ తదితర ముఖ్య నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వాలి

కోరుట్ల, ప్రభాతవార్త :

రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆరులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఇచ్చిన పిలుపుమేరకు కోరుట్లలో ఆర్డీవో కార్యాలయం ముట్టడి చేశారు. ఈ సందర్భంగా బుధవారం రోజున ఆర్డీవో కార్యాలయం ముందు సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, రెండు సంవత్సరాలు దాటిన ఇంతవరకు ఏ ఒక్కరికి ఇళ్ల స్థలాలు నిర్మించి ఇవ్వలేదన్నారు. గతంలో కోరుట్ల పట్టణంలోని జంబి గద్దె ఏరియా వద్ద ప్రభుత్వ ఆబాది భూదాన భూముల్లో పేదలు గుడిసెలు వేసుకొని నివాసమున్న ఇండ్లను గత సంవత్సరం క్రితం ప్రభుత్వ సిబ్బంది తొలగించిందణి, ఇంతవరకు వారికి భూములలో ఇల్లు ఇవ్వలేదన్నారు. కోరుట్లలోని అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ



నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నరసింగరావు హామీ ఇచ్చి మరిచారన్న స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట సంజయ్ ఎట్లాంటి చర్యలు తీసుకోలేదన్నారు స్థానిక సర్పంచ్ మరియు మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే ఇండ్ల స్థలాలు ఇస్తామని ఎన్నికల హామీ హామీగానే మిగిలిందన్నారు గత స్థానిక ఎన్నికల ముందు ప్రజా పరిపాలన పేరిట నిరుపేదలందరికీ దరఖాస్తులు స్వీకరించి సర్వే చేసి ప్రభుత్వం పేదలు గుర్తించి నోటీసులు జారీ చేసిందన్నారు కానీ ఇంతవరకు కూడా కోరుట్లలో ఉన్నటువంటి ప్రభుత్వ భూముల పైన పూర్తిస్థాయి సర్వే చేయలేదని అర్హులైన పేదలు ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా మున్సిపల్ లో గ్రామపంచాయతీలో సర్పంచులు కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు పేదలకు ఇల్లు ఇచ్చేంతవరకు వారి పక్షాన నిలబడాలని హితవు పలికారు లేని ఏరియాలో ప్రజాక్షేత్రంలో వారిని నిలదీస్తామని హెచ్చరించారు.అనంతరం రెవిన్యూ డివిజనల్ అధికారి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేత ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు సిపిఐ ఎంఎల్ న్యూ డ్రామా కసి జిల్లా నేత చింత భూమేశ్వర్, సిపిఎం,జిల్లా నేతలు కొంచెం శంకర్,గుమ్మడి రమేష్, తిరుపతి నాయక్, మునుగొండ గంగాధర్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఎన్నం రాధా, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎండి ముక్రం, మల్లాపూర్ రాజన్న, విద్యార్థి యువజన సంఘం నేతలు అందే వంశీకృష్ణ, ఎండి సమీర్, ఎండి గని, సుశీల పాల్గొన్నారు

కోరుట్ల వార్త

కోరుట్ల వెల్డింగ్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలో వెల్డింగ్ యూనియన్ ఎన్నికలు ప్రశాంతంగా పూర్తయ్యాయి. యూనియన్ సభ్యులు ఓటింగ్ ద్వారా నూతన కార్యక్రమ కమిటీని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడు మహమ్మద్ నయీమ్ భాయ్, ఉపాధ్యక్షునిగా మహమ్మద్ ఇమ్రాన్, కార్యదర్శిగా ఎం.ఏ. కలీం, జాయింట్ సెక్రటరీగా ఎం.డి. ఆసిం, క్యాషియర్గా మహమ్మద్ ముబీబ్ , ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యునిగాఅయూబ్ ఖాన్, బాడీ మెంబర్స్గా అధ్యక్షునిగా షకీల్ ఖాన్ , సభ్యులుగా మహమ్మద్ చాంద్ భాయ్, మహమ్మద్ ఆరిఫ్, మహమ్మద్ రియాజ్, సయీద్ పాషా, మహమ్మద్ సాజిద్, ఫిరోజ్ ఖాన్, మహమ్మద్ ఇమ్రాన్ ఎన్నికయ్యారు.

డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ

మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత

గంగాధర్ కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ 8వ వార్డులో రూ. 3 లక్షల 50 నిధులతో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణానికి స్థానిక వార్డు కౌన్సిలర్ తోట గంగాధర్ తో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ భూమి పూజ చేవట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. నాయకులు ఎడ్ల రమేష్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు

విద్యుత్ షాక్ తో గొర్రెల మృతి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో విద్యుత్ షాక్ తో ఆరు గొర్రెలు మృతి చెందినట్లు గొర్రెల కాపరి గడ్డం రాజేష్ గౌడ్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం తన గోర్లు గ్రామ శివారులో ని లక్ష్మీ [illegible] కోళ్ల ఫారం వెనుక మేత వేసింది వెళ్లాయి. ఈ క్రమంలో పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ ఎర్త్ రావడంతో ఆరు గోర్లు అక్కడికి అక్కడే మృతి చెందాయి. గొర్ల మృతితో సుమారు రూ. 95వేల నష్టం జరిగాయని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరారు.



గోవిందారం ఎంపీపీఎస్‌లో ప్రీప్రైమరీ తరగతుల ప్రారంభం

సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహణ

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని గోవిందారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ప్రీప్రైమరీ (యూకేజీ) తరగతులను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించి, విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టారు.మండల విద్యాధికారి యాల్ల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ విద్య చిన్నారుల మానసిక, సామాజిక, మేధో వికాసానికి బలమైన పునాది అని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు చేపడుతున్న చర్యలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, సర్పంచ్ పుల్లూరి ఉమారాణి దేవయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ప్యాట లావణ్య నారాయణ, ఉపసర్పంచ్ బింగి స్వామి, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు అశ్వక్ హుస్సేన్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. రాజేశం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీలో నీటి సమస్యకు పరిష్కారం

ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో బోరు మోటార్ అందజేత

భీమారం, ప్రభాతవార్త :

భీమారం మండలంలోని లింగంపేట గ్రామ ఎస్సీ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో బోరు మోటార్ అందజేశారు. గ్రామ ప్రజలు, స్థానిక నాయకత్వం నీటి కొరతను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి బోరు మోటార్ ఏర్పాటు చేయించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో చాలాకాలంగా ఉన్న తాగునీటి ఇబ్బందులను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపుతున్న చొరవ అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పుప్పాల కొమురయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు మిట్టపల్లి రాజారెడ్డి, పెళ్లి శరవందం, ఎల్లాల రాఘవరెడ్డి, ఎడమల రాజేందర్ రెడ్డి, గంగం రమేష్ రెడ్డి, జువ్వాజి శైలేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

మహిళా పై లైంగిక దాడి, బ్లాక్‌మెయిల్ కేసులో నిందితుడికి 3 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

బాధితురాలికి రూ.4 లక్షల పరిహారం

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో 2021లో నమోదైన కేసులో జగిత్యాల 1వ అదనపు జిల్లా !! సెషన్స్ న్యాయమూర్తి శ్రీమతి జి. సునీత రవీంద్రారెడ్డి తీర్పు వెలువరించారు. విచారణలో నేరం రుజువుకావడంతో కరీంనగర్‌కు చెందిన షేక్ ముజీబ్ అహ్మద్ (50)కు 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించడంతో పాటు, బాధితురాలికి రూ.4 లక్షలు పరిహారం చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది.ఈ కేసులో నిందితుడు షేక్ ముజీబ్ అహ్మద్ బాధితురాలితో పరిచయం పెంచుకుని వివాహం చేసుకుంటానని నమ్మించి మోసం చేయడంతో పాటు, ఆమెపై లైంగిక దాడికి పాల్పడి, డబ్బు, బంగారు నగలు తీసుకున్నాడు. అనంతరం బాధితురాలి వ్యక్తిగత ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తానని బెదిరిస్తూ ఆమెను బ్లాక్‌మెయిల్ చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఈ కేసును కోరుట్ల పోలీసులు సమగ్రంగా దర్యాప్తు చేసి, సాక్ష్యాలను సేకరించి చార్జిషీట్‌ను న్యాయస్థానంలో దాఖలు చేయడంతో నిందితుడికి శిక్ష పడింది. ఈ కేసులో దర్యాప్తు అధికారిగా అప్పటి ఇన్స్పెక్టర్ కె. రాజశేఖర్ రాజు సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించగా, ప్రభుత్వ తరఫున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బిట్ల నర్సయ్య సమర్థవంతంగా వాదనలు వినిపించారు.మహిళలపై మోసం, లైంగిక వేధింపులు, బ్లాక్‌మెయిల్, సోషల్ మీడియా ద్వారా బెదిరింపులు వంటి నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు ఎదురైతే బాధితులు భయపడకుండా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

మహిళల అభివృద్ధి కోసం గ్రామ సంఘం భవనాలు

కొండగట్టు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండిప్రభాతవార్త:



గ్రామాలలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవతో ప్రభుత్వం గ్రామాల్లో గ్రామ మహిళా సంఘ భవనాలు నిర్మించడం జరుగుతుందని, మహిళా అభివృద్ధి కోసం తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని కొండగట్టు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గ్రామాల్లో మహిళా సంఘ భవనాల కు ఆయా గ్రామాల్లో సర్పంచ్ లు బుధవారం భూమిపూజ చేశారు. కార్యక్రమానికి హాజరైన శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడారు.చొప్పదండి లోని కోనేరుపల్లి, సాంబయ్య పల్లి గ్రామ సంఘాలకు గ్రామ సంఘం భవనం నిర్మాణం గ్రామసర్పంచ్ లు భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో సాంబయ్య పల్లి సర్పంచ్ మాచర్ల రమాదేవి, కోనేరుపల్లి సర్పంచ్ కాసు వేణుగోపాల్ రాజు , ఉపసర్పంచ్ లు వార్డు మెంబెర్స్, ఏపీఎం.వాణి శ్రీ ,సి.సి, వి. ఓ అధ్యక్షురాలు వి.ఓ. ఏ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాల రుణాల రికవరీలో పురోగతి సాధించాలి

జిల్లా కలెక్టర్ కె.హరిత

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 1, ప్రభాతవార్త :



స్వయం సహాయక సంఘాలకు అందించిన రుణాలను తిరిగి వసూలు చేయడంలో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు తో కలిసి సెర్ప్, బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి రుణాల రికవరీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు స్త్రీ నిధి పథకం కింద రూ.18 కోట్ల రుణం అందించడం జరిగిందని, ఈ రుణాలను నిబంధనల ప్రకారం తిరిగి వసూలు చేయాలని తెలిపారు. బకాయి ఉన్న గ్రూపులను గుర్తించి వారితో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో 443 గ్రామ సమాఖ్య సంఘాలు, 10,392 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయని తెలిపారు. దీర్ఘకాలంగా బకాయిలు చెల్లించని సంఘాల నుండి రికవరీ చేపట్టాలని, బకాయిలను ఒకేసారి కాకుండా నెలవారీగా వసూలు చేయాలని తెలిపారు. అర్హత కలిగిన స్వయం సహాయక సంఘాలకు రుణ సదుపాయం కల్పించాలని సూచించారు. ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా విత్తనాలు, ఎరువులకు రుణాల డబ్బులు ఉపయోగపడతాయని, నెల వారి వసూలు కొరకు ఎపిఎంలకు లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి సాంబశివరావు, మెప్మా పిడి మోతిరామ్, డిపిఎంలు, ఎపిఎంలు పాల్గొన్నారు.

ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి

కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, జూలై 1, ప్రభాతవార్త :



ప్రజలతో మమేకమై సేవలు అందించే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం రాత్రి జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారిగా పనిచేస్తూ పదవీ విరమణ పొందుతున్న పిన్న రాజేశ్వర్ దంపతులు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయ డి.ఎ.ఓ.గా పనిచేస్తూ పదవి విరమణ పొందుతున్న పుప్పాల హనుమంతరావు దంపతులను డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా అధికారులతో కలిసి శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ విధులలో నిబద్ధతతో పని చేసి టైపిస్టు నుండి తహసిల్దార్ వరకు 39 సంవత్సరాలు సేవలు అందించారని తెలిపారు. డి.ఎ.ఓ. పుప్పాల హనుమంతరావు 39 సంవత్సరాల పాటు నిరంతరాయంగా సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగి విధులలో చేరిన రోజునే పదవీ విరమణ రోజు కూడా నిర్ణయించడం జరుగుతుందని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని, పదవీ విరమణ పొందిన అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మొక్కలు నాటడంతో పాటు వాటిని పరిరక్షించాలి

ధర్మపురి,ప్రభాతవార్త



మొక్కలు నాటడంతో పాటు వాటిని పరిరక్షించాలని సర్పంచుల మండల ఫోరం అధ్యక్షులు కాసారపు బాలగౌడ్ అన్నారు. ధర్మపురి మండలం, నేరెళ్ల గ్రామంలో వివిధ శాఖల అధికారులతో కలిసి బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బాలగౌడ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలని, గ్రామాన్ని పచ్చదనంతో నింపడానికి కలిసికట్టుగా కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడి రఘువర్ధన్, ఎంపీడీవో రవీందర్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్స్ డే

ఓదెల,ప్రభాతవార్త:



డాక్టర్స్ డే సందర్భంగా ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో వాసవి క్లబ్ సభ్యులు అలాగే ఆర్యవైశ్య యూత్ మండల అధ్యక్షులు పుల్లూరి పృథ్వీరాజ్ ఆర్ఎంపి పి.ఎం.పి డాక్టర్ మేకల శ్రీనివాస్ యాదవ్ ను ఘనంగా సన్మానం చేసి వారికి డాక్టర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇల్లంతకుంట మండల అధ్యక్షులు కండెం వేణు,వాసవి క్లబ్ ఓదెల మండలం అధ్యక్షులు కండెం మణితేజ వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు కండెం మమత పోత్కపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పుల్లూరి రాజకుమార్,వాసవి క్లబ్ ట్రెజర్ గర్రెపెల్లి శ్రీకాంత్, సెక్రటరీ చైతన్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల సేవలు అమూల్యం..!!

ప్రజల మన్ననలు పొందిన డా. సంపత్ రెడ్డి



జూలపల్లి,ప్రభాతవార్త:భగవంతుడు మనిషికి జన్మనిస్తే, ఆ ప్రాణాన్ని కాపాడి పునర్జన్మ ప్రసాదించే మహోన్నత బాధ్యతను వైద్యులు నిర్వర్తిస్తారని కొనియాడుతూ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జూలపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తూ ప్రజలకు విశిష్ట వైద్య సేవలు అందిస్తున్న డా. సంపత్ రెడ్డిని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.శాలువా కప్పి,పుష్పగుచ్ఛం అందించి వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండి అంకిత భావంతో వైద్య సేవలు అందిస్తున్న డా. సంపత్ రెడ్డి సేవలు ప్రశంసనీయమని కొనియాడారు.వైద్య వృత్తి అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాకుండా మానవ సేవకు ప్రతీక అని పేర్కొన్నారు.సమాజ ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల పాత్ర అత్యంత కీలకమని,వారి సేవలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు మేరుగు రమేష్,సిరిపురం సత్యం,,మేరుగు కనకయ్య,దీకొండ సంతోష్,కోడూరి శ్రీనివాస్,సీనియర్ పెద్దమనిషి అందే రాజయ్యతో పాటు సంఘ సభ్యులు,ప్రముఖులు పాల్గొని డా. సంపత్ రెడ్డికి ఘనంగా అభినందనలు తెలియజేశారు.

స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులు

జూలపల్లి,ప్రభాతవార్త:జులై 3న తెలంగాణ మోడల్ స్కూల్, కళాశాల పెద్దాపూర్,జూలపల్లి మండలం యందు ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్(ఎంపిసి,బైపిసి,సీఈసి,ఏసీఈ) వరకు మిగిలిన సీట్ల కోసం స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులను ఆహ్వానించడం అయినది ఆసక్తి గలవారు వర్జినల్ సర్టిఫికెట్ల తో కాలేజీలో జులై మూడవ తేదీన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల లోపు సంప్రదించగలరని కళాశాల ప్రిన్సిపల్ వి. సరిత ఒక ప్రకటనలో కోరారు.

గ్రామంలో విచ్చలవిడిగా సాగుతున్న బెల్టు షాపులను తక్షణమే బంద్ చేయాలి

రాగినేడు గ్రామంలో మేడగోని శ్రీనివాస్ గౌడ్ నిరాహార దీక్ష



పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలో విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్టు షాపుల మద్యం విక్రయాలను తక్షణమే బంద్ చేయాలని డిమాండ్ చేస్తూ అదే గ్రామానికి చెందిన మేడగోని శ్రీనివాస్ గౌడ్ బుధవారం నిరాహార దీక్ష చేపట్టారు. రాగినేడు గ్రామ బస్టాండ్ వద్ద ప్రత్యేక దీక్షా శిబిరం ఏర్పాటు చేసి ఆయన ఈ ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా మేడగోని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా 24 గంటల పాటు విచ్చలవిడిగా సాగుతున్న మద్యం అమ్మకాల కారణంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా తీవ్రంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బెల్టు షాపుల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా మద్యం విక్రయిస్తూ యువతను, కూలీలను మద్యానికి బానిసలుగా మారుస్తున్నారని మండిపడ్డారు. ఈ బెల్టు షాపుల వల్లే ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, గృహ హింస పెరిగిపోతోందని ఆరోపించారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి రాగినేడు గ్రామంలో ఉన్న బెల్టు షాపులను పూర్తిగా రద్దు చేయాలని, అక్రమ మద్యం విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బెల్టు షాపులు బంద్ చేసే వరకు తన పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు.

అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్

పెద్దపల్లి, ప్రభాతవార్త: 2026..27 విద్యా సంవత్సరానికి సంబంధించి అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తుందని పెద్దపల్లి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే జిల్లాలోని అర్హులైన ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని, ?ఆసక్తి గల అభ్యర్థులు జూలై 01, 2026 నుండి ఆగస్టు 31, 2026 లోపు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ వేగవంతం చేయాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష



సుల్తానాబాద్, ప్రభాతవార్త:

ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం మున్సిపాలిటీ 2వ వార్డులో ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించిన ఆయన, ప్రతి అర్హ ఓటరికి ఫారం అందేలా బీఎల్ఓలు చర్యలు తీసుకోవాలని సూచించారు. సేకరించిన ఫారాల వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, అర్హులెవరూ ఓటరు జాబితా నుంచి మినహాయింపుకు గురికాకుండా చూడాలని తెలిపారు.అనంతరం రెబ్బల్ దేవ్‌పల్లి గ్రామంలో భూముల సర్వేను తనిఖీ చేసి, పారదర్శకంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బషీరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ రమేష్, బిఎల్ ఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గ్రామ దేవతకు జలాభిషేకాలు

కాల్వ శ్రీరాంపూర్ : ప్రభాతవార్త: సమృద్ధిగా వర్షాలు పడి, పంటలు బాగా పండాలని, బుధవారం మొట్లపల్లి సర్పంచ్ తుల మనోహర్ రావు తో పాటు గ్రామస్తులు హనుమాన్ దేవాలయ లక్ష్మీగణపతి,రామాలయం, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, గ్రామా దేవతలు భూలక్ష్మి, మహాలక్ష్మి బొడ్రాయి, పోచమ్మ , దేవాలయాల్లో జలాభిషేకాలు చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మనోహర్ రావు మాట్లాడుతూ పాడిపంటల తో ప్రజలంతా సుభిక్షంగా చల్లగా ఉండాలని గ్రామ దేవతలను వేడుకున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లు సభ్యులు దొమ్మటి పోచారం,గ్రామస్తులు సమ్మయ్య, అశోక్, రవి, తిరుపతి,రాయమల్లు, శంకరయ్య,రాజేశం, రాజయ్య,రైతులు తదితరులు ఉన్నారు.



ఎల్ఐసిలో ఏఐఐఈఏ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చిగురుమామిడి, ప్రభాత వార్త :



హుస్నాబాద్ ఎల్ఐసి బ్రాంచ్ ఆఫీస్ లో బుధవారం రోజున ఏఐఐఈఏ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వేడుకలు గణంగా నిర్వహించారు. కరీంనగర్ డివిజన్ వ్యాప్తంగా ఏఐఐఈఏ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరిత వాతావరణములో వేడుకగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా అన్ని బ్రాంచి యూనిట్ల కామ్రేడ్ లు ఒకరికొకరు శుభాకాంక్షలు అభినందనలు తెలుపుకున్నారు. ఏకకాలంలో అందరు ఉద్యోగులు అధికారులతో కలిసి కట్టుగా మానవహారం నిర్మించి ఎల్ఐసిని మరింత బలోపేతం చేసేదిశగా సందేశాన్నివ్వాలని నాయకులు పిలుపునిచ్చారు. రిటైర్డ్ ఉద్యోగులందరిని కూడా ఇన్వాల్వ్ చేయాలన్నారు.ఈ మానవహారం ప్రధాన లక్ష్యం మన సంస్థను మరింత బలోపేతం చేసే దిశగా ఉండాలి. మన వాళ్ళు అనేక మంది ప్రతి నెల పెద్ద సంఖ్యలో రిటైర్ అవుతున్నారు. రిటైర్ అయ్యే లోపల ప్రతి ఒక్కరూ,చివరి రోజు వరకు సంస్థ అభివృద్ధి కోసం పాటుపడాలి. పాలసీ హోల్డర్లకు మెరుగైన సేవలు అందిస్తూ వారిని రిటైన్ చేసుకోవాలి. సంస్థ మార్కెట్ షేర్ ను కాపాడుకోవాలి. ఇవన్నీ అందరూ కలిసి పనిచేస్తేనే అవుతుందని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఎస్ అశోక్, జనరల్ సెక్రటరీ పి శంకర్ కుమార్ , బ్రాంచ్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంగిపల్లి సహకార సంఘం అధ్యక్షుడుగా రెడ్డి సీతారాం రెడ్డి..

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని గంగిపల్లి గ్రామ ధనలక్ష్మి ఫ్ ధాన్య విత్తన రైతు పరస్పర సహకార పరిమితి సంఘం ఎన్నికలు బుధవారం నిర్వహించారు. ఈ ఎన్నికలలో సంఘం,అధ్యక్షుడిగా గంగిపల్లి గ్రామానికి చెందిన రెడ్డి సీతారాం రెడ్డి (రిటైర్డ్ టీచర్) ఎన్నికయ్యారు. అలాగే జనరల్ మేనేజర్ గా పెద్దిరెడ్డి మహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులుగా పారిపెల్లి శ్రీనివాస్ రెడ్డి, బండ అనంత రెడ్డి, కేసిరెడ్డి మల్లా రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రెడ్డి సీతారాం రెడ్డి మాట్లాడుతు సంఘం అభివృద్ధి కోసం సంఘ రైతుల శ్రేయస్సు కోసం సేవా భావంతో ముందుకు రావడం జరిగిందన్నారు. సంఘంలో నిర్వహించే వ్యవహారాలను తన పూర్తి సామర్థంతో పని చేస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తమ నియామకానికి సహకరించిన పాలకవర్గానికి, రైతులకు, గ్రామస్తులకు సీతారాంరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

కాల్వను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

రంగపేట సర్పంచ్ రాంరెడ్డి డిమాండ్..

మానకొండూర్, ప్రభాతవార్త:



మండలంలోని రంగపేట గ్రామ శివారులోని డిబిఎం6,3ఎల్ ఉప కాల్వను జెసిబితో ధ్వంసం చేసి పైపులైను వేసిన రంగపేట గ్రామానికి చెందిన గోపు శ్రీనివాస్ రెడ్డి,అతనికి సహకరించిన అదే గ్రామానికి చెందిన గుడాల శ్రీనివాస్,అనిరెడ్డి సమ్మిరెడ్డి, పెసరు శ్రీనివాస్ లపై చర్యలు తీసుకోవాలని రంగపేట సర్పంచ్ కొత్త రాంరెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం మానకొండూర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్పంచ్ రాంరెడ్డి మాట్లాడుతూ..పై నలుగురు వ్యక్తులు ఇటీవల రాత్రి వేళలో ఎస్సారెస్పీ ఉపకాల్వను ధ్వంసం చేసి పైప్ లైన్ వేశారని తెలిపారు.ప్రభుత్వ ఆస్థి అయిన కాలువను ధ్వంసం చేసిన వారిపై ఎస్సారెస్పీ జిల్లా అధికారికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని సర్పంచ్ ఆరోపించారు.ఎస్సారెస్పీ అధికారులు ఇప్పటికైనా స్పందించి ఉప కాలువను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ రాంరెడ్డి డిమాండ్ చేశారు. ఎస్సారెస్పీ డిఈకి రాతపూర్వక ఫిర్యాదు అందించినట్లు గ్రామ సర్పంచ్ తెలిపారు. ఈ సమావేశంలో సంపత్ రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

ఘనంగా డాక్టర్స్ డే నిర్వాహన

మెట్టుపల్లి అర్బన్ ప్రభాతవార్త :



జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మెట్పల్లి పట్టణంలోని బుధవారం సాయి శ్రీనివాస హాస్పిటల్ ప్రముఖ కంటి వైద్య నిపుణులు బెజ్జారపు శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ... డాక్టర్ వృత్తి అనేది గొప్ప వరం లాంటిది డాక్టర్ సేవలతో ప్రజలకు చేరువై వారి ఆదరణ పొందడంలో ఆనందం దొరుకుతుందని తెలిపారు. హాస్పిటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ... వైద్యరంగంలో సుమారు 200 కు పైగా ఉచిత క్యాంపు నిర్వహించి ఇందిరా గాంధీ సద్భావన అవార్డును పొందిన డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలని కోరారు.డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ లతో పాటు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఆవుట్ల లక్ష్మణ్ తో పాట తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గడపే సంక్షేమం.... .ప్రతి కుటుంబానికి అండగా ఎమ్మెల్యే.

వీణవంక, ప్రభాత వార్త:



ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం ప్రజా సేవలో ముందుంటున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బుధవారం వీణ వంక మండలం లోని మండల కేంద్రంతో పాటు మండలములోని హిమ్మత్ నగర్, ఘనముక్కుల ,చల్లూరు తదితర గ్రామాల్లో లబ్ధిదారుల ఇండ్లకు స్వయంగా వెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. అనారోగ్యం, ప్రమాదా లు వంటి అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులేదుకుంటున్న కుటుంబాలకు సి ఎం ఆర్ ఎఫ్ ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని అందిస్తూ,ఎల్లప్పుడూ కష్టసుఖాల్లో కుటుంబాలకు అండగా ఉంటానని ధైర్యముతో పాటు భరోసా ఇచ్చారు.ఆయన వెంట జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ఎం.దిలీప్ కుమార్,వైస్ చైర్మన్ వాజీద్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు సత్యనారాయణ రావు,బాలకిషన్ రావు, మాజీ ఎంపిపి రేణుక తిరుపతిరెడ్డి సర్పంచులు మండల రాజకుమార్,గాజుల శంకర్,రామిడి సంపత్ రెడ్డి,నాయకులు ఉప సర్పంచ్ తాళ్ళపెల్లి మహేష్ ,మాజీ సర్పంచ్ సత్యనారాయణ నాయకులు గే ళ్ళు మల్లయ్య,చిలువేరు విజయ్ , రమేష్,భాస్కర్ రెడ్డి తో వివిధ గ్రామాల బి ఆర్ ఎస్ నేతలు పాల్గొన్నారు.

తహసిల్దార్ కు సిపిఐ నేతల వినతి పత్రం.

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలము లో నీ 26 గ్రామాలలో అర్హులైన ఎస్సీ, ఎస్టీ,బి సీ,మైనారిటీ లతో పాటు ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల వారికి ఇండ్ల స్థలాల తో పాటు ఇందిరమ్మ గృహాలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాలని బుధవారం మండల తహసిల్దార్ ముద్దసాని రమేష్ కి మండల సిపిఐ కార్యదర్శి చిలువేరు రాంగోపాల్ తో నేతలు వినతి పత్రం అందజేశారు.



బిఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజల్లో నమ్మకం

కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరిన వేములకుర్తి గ్రామ ఉప సర్పంచ్ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.



మెట్పల్లి.ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీ పట్ల,గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల ప్రజల్లో నమ్మకం ఏర్పడిందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామ ఉప సర్పంచ్ బర్మ మల్లయ్యతో పాటు,పలువురు వార్డు సభ్యులు బుధవారం కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఎమ్మెల్యే సంజయ్ తెలిపారు.అనంతరం వారికి ఎమ్మెల్యే సంజయ్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.వేములకుర్తి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని, ప్రజల కోసం నిరంతరం పనిచేస్తామని వారు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో నాయకులు ఎలాల దశరథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైద్యుల దినోత్సవం

మెట్పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని జగ్గసాగర్ గ్రామంలో వైద్యుల దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి ఎల్లాల అంజిత్ రెడ్డి,డాక్టర్ శివాని ని గ్రామ ప్రజల తరుపున బుధవారం ఘనంగా సన్మానించారు.అనంతరం ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ పుల్ల సాయగౌడ్,ఆర్ఐ సంధ్యా రాణి,ఉప సర్పంచ్ లక్ష్మ చిన్నయ్య,పంచాయతీ కార్యదర్శి మమత,జిపివో లక్ష్మణ్,నాయకులు ముదం నర్సింలు,మహేష్,వెంకటేష్, శ్రీనివాస్, గంగారెడ్డి, తది తరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీటితో అలర్జీ ?

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలం: మిషన్ భగీరథ నీటిని ఉపయోగించడం వల్ల అలర్జీ సమస్యలు వస్తున్నాయని మండలంలోని తిమ్మాపూర్ తండా గ్రామస్థులు సర్పంచ్ మెగావత్ లత విజయ్ కు ఫిర్యాదు చేశారు. గ్రామస్థుల ఫిర్యాదుపై స్పందించిన సర్పంచ్ మిషన్ భగీరథ అధికారులకు తెలియజేయగా గ్రామానికి చేరుకుని తాగునీటిని పరిశీలించారు. అనంతరం నీటి నమూనాలను (శాంపిళ్లను) సేకరించి ప్రయోగశాల పరీక్షల కోసం పంపించారు. పరీక్షల నివేదిక వచ్చిన తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెగావత్ లత, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఏఈ ఆకాంక్ష తదితరులు పాల్గొన్నారు.

ఖారాలో బల్లి కళేబరం.. ఆసుపత్రి పాలైన చిన్నారులు



సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రముఖ స్వీట్ దుకాణం ఖిశ్రీ బాలాజీ స్వీట్స్‌ఖిలో కొనుగోలు చేసిన ఖారా (బూందీ) ప్యాకెట్‌లో బల్లి కళేబరం దర్శనమివ్వడం పట్టణంలో తీవ్ర కలకలం రేపింది. కలుషితమైన ఆ ఖారాను తిన్న ఇద్దరు చిన్నారులు అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలయ్యారు. ప్రస్తుతం ఆ చిన్నారులు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు స్వీట్ షాప్ యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బల్లి వచ్చిన ఘటన స్థానికంగా సంచలనంగా మారడంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు బుధవారం దుకాణాన్ని తనిఖీ చేశారు.అధికారుల తీరు పక్షపాతంగా ఉందని, యజమానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. స్థానికుల నిలదీతలు, తీవ్ర విమర్శల నేపథ్యంలో అధికారులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. ఫుడ్ సేఫ్టీ అధికారిణి అనూష ఆధ్వర్యంలో అధికారులు మరోసారి పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణంలో ఉన్న నాణ్యతలేని ఆహార పదార్థాలను గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకుని చెత్తలో పారవేశారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడినందుకు గాను మున్సిపల్ అధికారులు సదరు బాలాజీ స్వీట్ హౌస్‌కు రూ. 1 లక్ష భారీ జరిమానా విధించారు. అనంతరం ఫుడ్ సేఫ్టీ శాఖ అధికారులు స్వీట్ విక్రయ దుకాణంతో పాటు, దాని తయారీ కేంద్రాన్ని కూడా అధికారికంగా సీజ్ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో ఎట్టకేలకు దుకాణాన్ని సీజ్ చేయడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేసుకోవాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 33 వార్డులో నాగుల లక్ష్మీ లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో ఇండ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించి హౌసింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికైన లబ్ధిదారులు ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఇండ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. కూలీలను, ఇంటి నిర్మాణానికి కావలసిన మెటీరియల్ ను అందుబాటులో పెట్టుకొని పనుల్లో వేగం పెంచాలని తెలిపారు. హౌసింగ్ అధికారులు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఈ సాజిద్, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు

స్థానిక హమాలీలతో పని చేయించాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని పొత్తూరు గ్రామంలో దుకాణం దారులు స్థానిక హమాలి కార్మికులతో పని చేయించాలని ఏ ఐ టి యు సీ జిల్లా కార్యదర్శి కడారి రాములు డిమాండ్ చేశారు.గత 23 సంవత్సరాలుగా ఐ కేపీ,సొసైటీ కేంద్రాలలో పనిచేస్తున్న మరియు గ్రామములో ఉన్న దుకాణం షాపుల్లో హమాలి కార్మికులుగా జీవనం సాగిస్తున్నారన్నారు.గత మే డే సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే మే డే ఉత్సవానికి ఆర్థిక సహాయాన్ని అడిగినందుకు స్థానిక కార్మికులను పిలవకుండా,బీహార్,యూపీ కార్మికులను అతితక్కువ కూలీకి పని చేయిస్తు,స్థానిక కార్మికులకు ఉపాది లేకుండా ఇబ్బందుల పాలు చేయిస్తున్నారని అన్నారు.స్థానిక కార్మికులకు అన్యాయం చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో భూంపెల్లి భూంరెడ్డి,గుంటి శ్రీనివాస్,గుంటి రాజయ్య,కొట్టె రాములు,కదురు శ్రీను,ఆశిల మల్లేశం,తోట ఆగయ్య,నాగరాజు,కదురు మొండయ్య,బీరయ్య, అంజయ్య,శ్రీకాంత్,కోల వెంకన్న తదితర కార్మికులు పాల్గొన్నారు

విద్యార్థులకు బ్యాగుల వితరణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని కంది కట్కూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ చిట్స్ డిస్టిక్ 320 జి రీజియన్ 1 జోన్ టు 202627 వారి సౌజన్యంతో 15 వేల రూపాయల విలువ గల స్కూల్ బ్యాగులను బుధవారం అందించారు.అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలోక్లబ్ అధ్యక్షులు లయన్ రమేష్ గౌడ్,కోశాధికారి శ్రీనివాస్ గౌడ్,సభ్యుడు రామ్ రెడ్డి,జోనల్ చైర్ పర్సన్ సత్యనారాయణ రావు,ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి,ఉపాధ్యాయులు రాజు,తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామానికి చెందిన మద్దికుంట తిరుపతికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.24,500 విలువైన చెక్కును బిఆర్ఎస్ నాయకుడు,మాజీ ఉపసర్పంచ్ అల్వాల సాయిరాం బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా అల్వాల సాయిరాం మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడం ఎంతో అభినందనీయమని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని వాటి ప్రయోజనాలను పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్ రోజా నాగేశ్వర్ రావు, బిఆర్ఎస్ నాయకులు సాదుల భాస్కర్,వేముల కిషన్,మేరుగు తిరుపతి,మామిడాల శ్రీనివాస్,జక్కని రమేష్,దూస మహేందర్,ఆల్వాల ప్రశాంత్,మామిడాల రాజు,కోడం శ్రీనివాస్,మేరుగు శేఖర్,గడ్డం కిరణ్,కుచన సాయి,బాబు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

సర్ "పై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి

మోతె, జులై 1 ప్రభాత వార్త.

. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మోతె మండల కేంద్రంలోని రైతు వేదికలో బీఎల్‌వోలు, సంబంధిత అధికారులకు ఎస్ఐఆర్ ప్రక్రియపై శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఇంటింటి సర్వే నిర్వహించి, అర్హులైన ఓటర్ల పేర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులను పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త



ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాల్లో వివరాలు పక్కాగా నింపాలి



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఎన్యూమరేషన్ ఫారాల్లో వివరాలు పక్కాగా నింపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల నుంచి ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ కార్యక్రమాన్ని సిరిసిల్ల పట్టణంలోని 33 వార్డులో బూత్ నంబర్ 163,164, 166 కేంద్రాల పరిధిలో బుధవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించి,పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ బూత్ లెవల్ అధికారి (బీ ఎల్ ఓ) లు ఓటర్లకు ఇప్పటికే పంపిణీ చేసిన ఫారాలతోపాటు ప్రస్తుత పాస్ పోర్ట్ సైజ్ ఫొటో తీసుకోవాలనిసూచించారు . ఫారంలో అన్ని వివరాలు పక్కాగా నింపాలని ఆదేశించారు. అన్ని వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయాలని తెలిపారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ శ్రీధర్ బాబు, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని వెల్జిపూర్ గ్రామంలో బుధవారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గ్రామదేవత పోచమ్మకు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు.మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు మోసుకొని ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామంలో శాంతి,సుభిక్షం,ప్రజల ఆయురారోగ్యాల కోసం అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు, సభ్యులు,గ్రామ పెద్దలు,మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.భక్తిపారవశ్యంతో కార్యక్రమం వైభవంగా జరిగింది.

కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తెమెట్టెల పంపిణి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని తాళ్ళ పెల్లి గ్రామంలో పాడిరైతు బొల్లవేని నర్సయ్య మీనవ్వ కూతురు హన్విక వెంకటేష్ వివాహానికి కరీంనగర్ డెయిరీ పుస్తేమట్టెలు అందజేశారు.కరీంనగర్ డెయిరీ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని,అందులో భాగంగా కళ్యాణమస్తు పథకం ద్వారా ఆడబిడ్డ పెళ్ళికి పుస్తేమెట్టెలు అందజేశామని సూపర్ వైజర్ రాంరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో,పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షురాలు పద్మ నర్సింహా రెడ్డి, కార్యదర్శి రాజిరెడ్డి, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసాతో రైతుకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

కొడిమ్యాలలో కృతజ్ఞత కార్యక్రమం..
సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ కావడంతో మండల కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కృతజ్ఞత కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ప్రభుత్వ రైతు సంక్షేమ కార్యక్రమాలను కొనియాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నెముక అని, అలాంటి రైతుకు ఆర్థిక భరోసా కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పంటల సాగు వ్యయాలు రోజురోజుకూ పెరుగుతున్న తరుణంలో రైతు భరోసా నిధులు రైతులకు కొంత మేర ఊరటనిస్తాయని అభిప్రాయపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ రైతు కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు. నాయకులు మాట్లాడుతూ రైతు సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని, రైతు ఆర్థికంగా బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. రైతుల కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను



గ్రామ స్థాయిలో ప్రతి రైతుకు చేరేలా కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోగూరి నాగభూషణ్ రెడ్డి, టిపిసిసి సభ్యులు గోగూరి మహిపాల్ రెడ్డి, పాక్స్ చైర్మన్ బండ రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండూరు రాజేష్, సర్పంచ్లు గడ్డం జీవన్ రెడ్డి, కడారిమల్లేశం, మహేష్ , శ్రీనివాస్ రెడ్డి, ముత్యం రెడ్డి, తిరుపతి, హుస్సేన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ కుమార్, పూడూర్ మాజీ సర్పంచ్ ఐలయ్య, అజయ్ రెడ్డి, నజీర్, పాపి రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ గౌడ్, రాఘవ రెడ్డి, చింటూ, సల్మాన్, రైతు నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఉపసర్పంచులు, సింగిల్ విండో చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో ఓటరు నమోదు పరిశీలన

బూత్ లెవెల్ అధికారులకు జగిత్యాల అడిషనల్ కలెక్టర్ బి. ఎస్ లత దిశా నిర్దేశం

బీర్పూర్ ప్రభాత వార్త

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో ప్రస్తుతం కొనసాగుతున్న ఓటర్ల సవరణ/సర్వే (సరు) ప్రక్రియను జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బి. ఎస్ లత ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి, క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిశితంగా పరిశీలించారు.ఇందులో భాగంగా తుంగూరు గ్రామాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్, అక్కడ జరుగుతున్న సర్వే ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించారు. విధుల్లో ఉన్న బూత్ లెవెల్ అధికారులతో మరియు స్థానిక ఓటర్లతో నేరుగా మాట్లాడారు. సర్వే ఏ విధంగా జరుగుతోంది, నమోదు ప్రక్రియలో ఎలాంటి వ్యూహాలు పాటిస్తున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు."ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి తప్పులకు తావులేకుండా, అత్యంత పారదర్శకంగా పనులు పూర్తి చేయాలి. ఎలాంటి సాంకేతిక లేదా ఇతర సమస్యలు



తలెత్తకుండా ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి." అని బి.ఎల్.ఓ.లకు దిశా నిర్దేశం చేశారు.అనంతరం స్థానిక ఓటర్లతో ముఖాముఖి మాట్లాడి, మార్పులు చేర్పులు చేయడంలో, అప్లికేషన్ ఫారం లో వివరాలు నమోదు చేయడంలో గానీ ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో బీర్పూర్ మండల తహసిల్దార్ సుజాత, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్, గిరిదావరి శ్రీనివాస్, స్థానిక జి.పి.ఓ, బి.ఎల్.ఓ మహమ్మద్ రఫీ మరియు గ్రామ సర్పంచ్ అర్ష కోట రాజగోపాల్ రావు,తో పాటు స్థానిక యువకులు రవిచంద్ర, గంగాధర్ మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ధర్మారం శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడిగా దండిగ శంకర్ యాదవ్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ ధర్మారం గ్రామంలోని శ్రీకృష్ణ యాదవ సంఘ భవనంలో బుధవారం సంఘ సభ్యుల ప్రాథమిక సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించారు.ఈ సమావేశానికి గ్రామ పరిధిలోని యాదవ సామాజిక వర్గానికి చెందిన పెద్దలు,యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.సమావేశంలో ముఖ్యంగా సంఘం బలోపేతం,భవిష్యత్తులో చేపట్టబోయే సామాజిక,సంక్షేమ కార్యక్రమాలు, సంఘ భవన అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై సభ్యులు సుదీర్ఘంగా చర్చించి,పలు నిర్ణయాలు తీసుకున్నారు.అనంతరం సంఘం నూతన కార్యవర్గ ఎన్నికను ఏకగ్రీవంగా నిర్వహించారు.సంఘం నూతన అధ్యక్షుడిగా దండిగ శంకర్ యాదవ్,ఉపాధ్యక్షుడిగా దండిగ తిరుపతి యాదవ్,సెక్రటరీగా పరమాల కొమురెల్లి యాదవ్లను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అలాగే కమిటీ సభ్యులుగా పరమాల లచ్చయ్య యాదవ్,కొండవీని మల్లయ్య యాదవ్,కాసాడి కొమురెల్లి యాదవ్లు నియమితులయ్యారు.ఈ నూతన కమిటీ రాబోయే కాలంలో సంఘం తరఫున బాధ్యతలు నిర్వహించనుంది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు దండిగ శంకర్ యాదవ్ మాట్లాడుతూ,సామాజిక వర్గ పెద్దలు, సభ్యులందరూ తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు.అందరినీ కలుపుకుంటూ,పరస్పర సహకారంతో సంఘం యొక్క సర్వతోముఖాభివృద్ధికి,యాదవ సోదరుల ఐక్యతకు శాయశక్తులా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మాజీ అధ్యక్షుడు పరుమాల రాజన్న యాదవ్, సంఘ పెద్దలు,వివిధ గ్రామాల ప్రతినిధులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి శాలువాలు కప్పి,పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

కండ్లపల్లి పాఠశాలలో వనపర్తి రమేష్ దుర్గ దంపతుల ఉదారత..

విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు, విద్యా సామగ్రి పంపిణీ!

బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల పరిధిలోని కండ్లపల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామస్తులు దాత వనపర్తి రమేష్ దుర్గ ఆధ్వర్యంలో ఉచితంగా పాఠశాల బ్యాగులు మరియు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. బుధవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి సిరువ నాగభూషణం, కండ్లపల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి తోగిటి సత్తవ్వ , సురేందర్ లను ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాసం వేణుగోపాల్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా అతిథులు ఏం.ఈ.ఓ ,గ్రామ సర్పంచ్,మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని సొంత ఖర్చులతో అందించి వనపర్తి రమేష్ దుర్గ వారి విద్యాభ్యాసానికి ఎంతో గొప్ప ప్రోత్సాహాన్ని ఇచ్చారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పిల్లల అభివృద్ధికి సమాజంలోని దాతలు ఇలా ముందుకు వచ్చి సహకరించడం ఎంతో అభినందనీయమని, ఇది మిగతా వారికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాసం వేణుగోపాల్ మాట్లాడుతూ, తమ పాఠశాల విద్యార్థులపై ప్రత్యేక అభిమానంతో ఈ సాయం అందించిన దాత వనపర్తి రమేష్ దుర్గ గారికి ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల ఉన్నతి కోసం ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సేవా కార్యక్రమంలో వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



జగిత్యాల వార్త



గొల్లపెల్లి మల్లవ్వ సేవలు చిరస్మరణీయం

ప్రముఖ గాయకులు మురళీమధు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త



నిరంతరం సమాజ సేవకు అంకితమై అన్నదాతగా పేరు గాంచిన గొల్లపెల్లి మల్లమ్మ సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని ప్రముఖ రచయిత, గాయకులు మురళి మధు అన్నారు.బుధవారం స్థానిక వర్తక సంఘం వేదిక లో గాణకోకిల కళానికేతన్ జగిత్యాల అధ్యక్షుడు గొల్లపెల్లి శ్రీరాములు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మకు నీరాజనం కార్యక్రమంలో మల్లమ్మ చిత్ర పటానికి పులమాలలు వేసి రెండు నిముషాలు మౌనం పహించి నివాళులు అర్పించారు.గాయకులు మురళి మధు, శోభ, జూపాక తిరుపతి ఆలపించిన అమ్మ పాటలు అలరించాయి, కళాశ్రీ అధినేత గుండేటి రాజు, గాయనీ మణి శోభ, కంచి కిషన్, గాయకుడు పలిగిరి రాజేందర్,డాక్టర్ వాసాల శ్రీధర్, గొల్లపెల్లి రాజ్ కిషోర్, రాజ్ గోపాల్, లక్ష్మ ణ్ గౌడ్, రాజేంద్రప్రసాద్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, భాగ్యలక్ష్మి, శారద తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవిపల్లి గ్రామ రెడ్డి సంఘ అధ్యక్షుడిగా గోపాల్ రెడ్డి

సారంగాపూర్ ప్రభాత వార్త:

మండలములోని లక్ష్మీదేవిపల్లి గ్రామ రెడ్డి సంఘ అధ్యక్షుడి గా బుధవారం నోముల గోపాల్ రెడ్డి ని ఎన్నుకున్నారు . ఉపాధ్యకుడి గా ఏలేటి రాజేశ్వర్ రెడ్డి ,,క్యాషేయియర్ గా నేరెళ్ళ మహిపాల్ రెడ్డి , డైరెక్టర్ లు గా ఏలేటి నరసింహ రెడ్డి,గోపు శ్రీధర్,బుగ్గరపు అశోక్,ఏలేటి లింగారెడ్డి,ఎడమల జైపాల్ రెడ్డి ఎన్నుకున్నారు సంఘా అభివృద్ధి కొరకు , సంగ ఐక్యత కొరకు పాటు పడుతని నోముల గోపాల్ రెడ్డి తెలియజేశారు.

వైద్యుల పరిరక్షణ భాద్యత ప్రజలదే

జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి ఇంచార్జి సూపరేండెంట్ విజయ్ రెడ్డి
సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో జాతీయ వైద్య దినోత్సవం వేడుకలు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:

వైద్యుల పరిరక్షణ భాద్యత ప్రజలదే నని, ప్రాణాలు పణంగా పెట్టి సేవాలందిస్తున్నామని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి ఇంచార్జి సూపరేండెంట్ విజయ్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆస్పత్రి(పాత బస్ స్టాండ్) లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు న్యాయవాది హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో పాటు ప్రభుత్వ డాక్టర్లు విజయ్ రెడ్డి, వెంకటేష్, ప్రవీణ్, నవీన్, అచ్యుత్, శ్రీపతి, ముదసిర్,పద్మ, స్వేత లను, ప్రయివేటు డాక్టర్స్ మోహన్ రెడ్డి,హేమంత్, విక్రమ్, వేణు,నితిన్,అమిత్,వేణుగోపాల్ రెడ్డి, విశాల్, సురేందర్,ఫన్నీంద్ర, నిర్మల, ప్రసాద్ లను మెమంటోలు, శాలువాలతో హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్లు ప్రత్యక్ష దేవుళ్ళని అమ్మ జన్మనిస్తే డాక్టర్లు పునర్జన్మ నిస్తారని, కరోనా మహ్మమారి నుండి ప్రాణాలు లెక్క చేయక డాక్టర్లు అందించిన సేవలను కొనియాడారు.ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణ చేపట్టడం హర్షణీ యమన్నారు.ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కార్యదర్శి గౌరి శెట్టి విశ్వ నాథ్,ఆర్. ఎం. పి. అధ్యక్షులు రాజ్ గోపాల్ చారి, పెన్షనర్స్ జిల్లా కార్యదర్శి పి. హన్మంత్ రెడ్డి,ఉపాధ్యక్షులు వి. ప్రకాష్ రావు, పుప్పాల నర్సింగం రావు,ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్లు, నర్సింగ్, వైద్య సిబ్బంది, సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్, టీ బీసీ జేఏసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

వైద్యులను సత్కరించిన కాకతీయ విద్యార్థులు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్ విద్యార్థులు నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిని సందర్శించి వైద్యులకు పుష్పగుచ్ఛాలు అందజేసి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కొనియాడారు. ప్రతి ఒక్కరి జీవితంలో వైద్యుల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొంటూ, కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి వైద్యులు విద్యార్థులకు ఆరోగ్యకరమైన జీవనశైలి, వ్యక్తిగత పరిశుభ్రత, సమతుల్య ఆహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

జర్మనీ ఓస్ట్‌ఫాలియా యూనివర్సిటీతో శాతవాహన ఒప్పందం

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

జర్మనీలోని ఖిఓస్ట్‌ఫాలియా యూనివర్సిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్‌ఖితో శాతవాహన విశ్వవిద్యాలయం కీలక అవగాహన ఒప్పందం కుదుర్చుకుందనీ



ఒక ప్రకటనలో బుధవారం పేర్కొన్నారు. శాతవాహన వర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య యు. ఉమేష్ కుమార్ జర్మనీ పర్యటనలో భాగంగా ఈ భాగస్వామ్యం సాధ్యమైందనీ తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా రెండు విశ్వవిద్యాలయాల మధ్య విద్యార్థులు, అధ్యాపకుల మార్పిడి కార్యక్రమాలతో పాటు పరిశోధనలు, సాంకేతిక రంగాలలో పరస్పర సహకారం పెంపొందనుందనీ వివరించారు. ఆధునిక ఉన్నత విద్యా ప్రమాణాలను అందుకునే దిశగా, విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు వీసీ ఉమేష్ కుమార్ తెలిపారు.

ప్రజా సేవతోనే జీవిత పరమార్థం

ఘనంగా బి.ఎన్.రావ్ ఫౌండేషన్ వార్షికోత్సవం

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త:

ప్రజలకు సేవ చేయడం ద్వారానే మానవ జీవితానికి పరమార్థం



లభిస్తుందని పరువురు వక్తలు అన్నారు. బుధవారం ఫిలిం భవన్ లో జరిగిన డాక్టర్ బి.ఎన్ రావు హెల్త్ ఫౌండేషన్ పదవ వార్షికోత్సవానికి కార్పొరేషన్ కాంగ్రెస్ చైర్మన్, కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, శాతవాహన యూనివర్సిటీ ప్రొ. డాక్టర్ హరికాంత్ లు అతిథులుగా హాజరై ప్రసంగించారు. డాక్టర్ బి.ఎన్ రావు సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి అని అన్నారు. కరోనా సమయంలోనే కాకుండా నిరంతరం రక్తహీనత కలిగిన బాలికలకు పోషకాల పంపిణీ, పేదలకు ఉచిత వైద్య సేవలు ఫౌండేషన్ ద్వారా అందిస్తున్నారని అన్నారు. వైద్యరంగంలో దోపిడీ వ్యవస్థ మారి, ప్రక్షాళన జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాక్ డైరెక్టర్ రమేష్, బీకాం సిఎండి మధుసూదన్ రెడ్డి, పలువురు ఉద్యమకారులు ఇప్పనపల్లి సాంబయ్య, బూత్కూరి కాంత, బ్రాహ్మండ్లపల్లి యుగంధర్, అతికం రాజశేఖర్, బర్కత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

అపోలో రీచ్ హాస్పిటల్స్‌లో నేత్ర వైద్య విభాగం ప్రారంభం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ ప్రజలకు నాణ్యమైన, అత్యాధునిక నేత్ర వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో అపోలో రీచ్ హాస్పిటల్స్‌లో ప్రత్యేక నేత్ర వైద్య విభాగాన్ని ప్రారంభించినట్లు ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ డా. నాగ సతీష్ కుమార్ ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. ప్రముఖ నేత్ర వైద్య నిపుణుడు డా. వంశీచక్ర శ్రీరామ్



నేతృత్వంలో పనిచేసే ఈ విభాగంలో ముత్యబిందు, గ్లాకోమా, మధుమేహం వల్ల వచ్చే రెటీనా వ్యాధులు, పిల్లల కంటి సమస్యలు, ఇతర కంటి సంబంధిత సమస్యలకు అత్యాధునిక పరికరాలతో పరీక్షలు, చికిత్సలు, శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మెరుగైన వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానికంగానే అత్యుత్తమ సేవలను అందించడమే తమ ఉద్దేశమని డా. నాగ సతీష్ కుమార్ పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం అపోలో రీచ్ హాస్పిటల్స్ ప్రత్యేక ఆరోగ్య పరీక్షల ప్యాకేజీలను కూడా అందుబాటులోకి తెచ్చిందనీ తెలిపారు. అందులో భాగంగా ఖిఅపోలో ప్రొహెల్త్ అడ్వాన్స్‌డ్ హెల్త్ ప్రోగ్రామ్‌ఖిలో పూర్తి శరీర పరీక్షలతో పాటు నేత్ర వైద్య నిపుణుల సంప్రదింపులు, సమగ్ర కంటి పరీక్షలు అందిస్తున్నారనీ వివరించారు. వీటితో పాటు గుండె సంబంధిత సమస్యలను ముందస్తుగా గుర్తించే ఖిహెల్తీ హార్ట్ ప్రోగ్రామ్‌ఖి, కార్డియాక్ స్క్రీనింగ్ ప్యాకేజీలు, అత్యాధునిక ఎంఆర్ఐ స్కానింగ్ ప్యాకేజీలను కూడా తక్కువ ధరలకే అందిస్తున్నట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ఆరోగ్య సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి నివారించుకోవడానికి ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

పారమితలో డాక్టర్స్ డే వేడుకలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

కరీంనగర్ అల్గునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్లో బుధవారం డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సమాజానికి ఆరోగ్య భద్రతను అందిస్తూ మానవాళి సేవలో నిరంతరం నిమగ్నమై ఉండే వైద్యుల సేవలను



కొనియాడుతూ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు, ప్రసంగాలు ఆకట్టుకుని వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ పట్టణ ప్రముఖ మినిమల్ యాక్సెస్ ప్రోక్టాలజీ విభాగంలో జాతీయ స్థాయి వక్త, శిక్షకుడు, లాప్రోస్కోపిక్ , లేజర్ సర్జన్ డా. ప్రదీప్ కుమార్, ప్రముఖ ఇంటర్వేషనల్, రేడియోలజిస్ట్ డా. కాంచన్ ప్రట్టిలు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వైద్య వృత్తిలో సేవాభావం, మానవత్వం, అంకితభావం ఎంత ముఖ్యమో వివరిస్తూ వారి అనుభవాలను పంచుకున్నారు.

పారమిత పాఠశాలల చైర్మన్ డా. ఈ. ప్రసాద్ రావు మాట్లాడుతూ, "వైద్యులు ఆరోగ్యాన్ని ప్రసాదించడమే కాదు, జీవితంపై ఆశను నింపే మహోన్నత వ్యక్తులని కొనియాడారు. డాక్టర్ సేవలు సమాజానికి ఎనలేనివన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా విద్యార్థులు వైద్యుల పట్ల గౌరవాన్ని వ్యక్తం చేయడం అభినందనీయమైన విషయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రసాద్, సమన్వయకర్త జి.దీప్తి రాణి, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ ఘనంగా డాక్టర్స్ డే ఉత్సవాలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరికి సంతోషకరమైన జీవితాన్ని గడపాలని ఉంటుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, విఎన్నార్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై



మాట్లాడారు. బి.సి.రాయ్ జయంత్సోవం ఒక గొప్ప పండుగ అని, దేశవ్యాప్తంగా చాలా ఘనంగా నిర్వహిస్తారని చెప్పారు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం వారి స్మారకార్థమై అనేక కార్యక్రమాలను నిర్వహిస్తారని ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. సమాజాభివృద్ధిలో వైద్యుల పాత్ర చాలా కీలకమైనదని తెలిపారు. వైద్యులతో సమాజంలో అభివృద్ధి చోటు చేసుకుంటుందని ప్రధానంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండడానికి వారు చేసేటువంటి కృషి అద్భుతమైన ఫలితాలు ఇవ్వడమే కాకుండా ఇతరులకు ఆదర్శంగా ఉంటుందని చెప్పారు. నేటి సమాజంలో డాక్టర్లు అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించడమే కాకుండా విలువలకు కట్టుబడి ఉన్నారని చెప్పారు. డాక్టర్ చేసిన త్యాగం ఎవరు చేయలేరని, అందుకే వారిని ప్రాణ రక్షకులుగా ఫ్రంట్ వారియర్స్ గా గుర్తించారని కొనియాడారు. అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు వివిధ మెడికల్ కళాశాలల్లో దిగ్విజయంగా మెడిసిన్ పూర్తి చేసుకున్న సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు...

ప్రజా సేవతోనే జీవిత పరమార్థం

ఘనంగా బి.ఎన్.రావ్ ఫౌండేషన్ వార్షికోత్సవం

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త:

ప్రజలకు సేవ చేయడం ద్వారానే మానవ జీవితానికి పరమార్థం లభిస్తుందని పరువురు వక్తలు అన్నారు. బుధవారం ఫిలిం భవన్ లో జరిగిన డాక్టర్ బి.ఎన్ రావు హెల్త్ ఫౌండేషన్ పదవ వార్షికోత్సవానికి కార్పొరేషన్ కాంగ్రెస్ చైర్మన్, కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, శాతవాహన యూనివర్సిటీ ప్రొ. డాక్టర్ హరికాంత్ లు అతిథులుగా హాజరై ప్రసంగించారు. డాక్టర్ బి.ఎన్ రావు సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి అని అన్నారు. కరోనా సమయంలోనే కాకుండా నిరంతరం రక్తహీనత కలిగిన బాలికలకు పోషకాల పంపిణీ, పేదలకు ఉచిత వైద్య సేవలు ఫౌండేషన్ ద్వారా అందిస్తున్నారని అన్నారు. వైద్యరంగంలో దోపిడీ వ్యవస్థ మారి, ప్రక్షాళన జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాక్ డైరెక్టర్ రమేష్, బీకాం సిఎండి మధుసూదన్ రెడ్డి, పలువురు ఉద్యమకారులు ఇప్పనపల్లి సాంబయ్య, బూత్కూరి కాంత, బ్రాహ్మండ్లపల్లి యుగంధర్, అతికం రాజశేఖర్, బర్కత్ అలీ తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

తహసీల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన సిపిఐ

తిమ్మాపూర్ ప్రభాత వార్త :

ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు, ఆర్థికంగా వెనుకబడిన ఓసి కులాలను గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేయాలనిసిపిఐ పార్టీ తిమ్మాపూర్ మండల సమితి బోయిని తిరుపతి ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి నాయకులు గంగిపల్లి శంకర్ ప్రాంతాల తిరుపతిరెడ్డి ఆవునూరి రమేష్ సముద్రాల రాజయ్య వందల భాస్కర్ రెడ్డి కొంటూ శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది



భాద్యతలు స్వీకరించిన నూతన మండల అభివృద్ధి అధికారి.

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎ.రవి సుధాకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతములో ఇక్కడ పనిచేసిన శ్రీధర్ పదవి విరమణ పొందడంతో,ఆస్థానంలో ఆ కార్యాలయ సూపరిం టెండ్ శ్రీధర్ గౌడ్ ఇంచార్జి కొనసాగారు.అంతే కాకుండా ఇక్కడి పనిచేసిన మండల పరిషత్ అధికారి సురేందర్ పదోన్నతి వెళ్లి పోవడంతో,ఆయన స్థానములో కేశవపట్నం ఎం పి ఓ కె.ప్రభాకర్ భాద్యతలు స్వీకరించారు.జిల్లా పరిషత్ లో సూపరింటెండ్ గా పని చేసిన రవి సుధాకర్ విధుల్లో చేరడంతో ,అభివృద్ధి పనులు నిరాటకంగా కొనసాగుతాయని మండల సర్పంచులు ఆశాభావం వ్యక్తం చేశారు.విధుల్లో చేరేందుకు విచ్చేసిన ఎం పి డి ఓ కు కార్యాలయ ఉద్యోగులు స్వాగతం పలికారు.

హుజురాబాద్ డివిజన్‌లో ముమ్మరంగా ఎస్ఐఆర్ కార్యక్రమం

-- గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు ఆర్డీవో జల కుమారి ఆదేశం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ఎన్నికల సంఘం జారీ చేసిన ప్రత్యేక ఆదేశాల మేరకు హుజురాబాద్ డివిజన్ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని అధికారులు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) మరింత వేగవంతం చేయాలని హుజురాబాద్ ఆర్డీవో జల కుమారి స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, రెవెన్యూ అధికారులతో కలిసి ఆమె ఈ ప్రక్రియ ప్రగతిపై ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. క్షేత్రస్థాయిలో సర్వే జరుగుతున్న తీరును, ఎదురవుతున్న సవాళ్లను ఈ సందర్భంగా ఆమె సుదీర్ఘంగా చర్చించారు. జూన్ చివరి వారంలోనే మొదలైన ఈ కీలక సర్వేలో అధికారులు, బీఎల్ఓలు, బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు) ఒకరితో ఒకరు పరస్పరం పూర్తి సమన్వయంతో పనిచేయాలని ఆర్డీవో సూచించారు. డివిజన్ పరిధిలోని ప్రతి అర్హుడైన ఓటరుకూ నిబంధనల ప్రకారం గణన ఫారాలు అందేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఏ ఒక్క



ఓటరు కూడా ఈ ప్రక్రియలో విస్మరణకు గురికాకూడదని, వంద శాతం పారదర్శకతతో సర్వేను ముందుకు తీసుకెళ్లాలని ఆమె స్పష్టం చేశారు. గణన ఫారాలు నింపే క్రమంలో స్థానిక ప్రజలకు, ఓటర్లకు ఎలాంటి సందేహాలు, సాంకేతిక ఇబ్బందులు ఎదురైనా, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) వాటిని క్షేత్రస్థాయిలోనే వెంటనే నివృత్తి చేయాలని ఆర్డీవో ఆదేశించారు. క్లిష్టమైన సమస్యలు ఏవైనా ఉంటే, వాటిని దాచకుండా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన పరిష్కారం కనుగొనాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ స్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేసినప్పుడే ఎన్నికల సంఘం లక్ష్యాలు నెరవేరుతాయని, క్షేత్రస్థాయి పనుల్లో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని అన్నారు.

డివిజన్ పరిధిలోని ఆయా మండలాల్లో జరుగుతున్న ఈ ఎస్ఐఆర్ పనులను సంబంధిత తహశీల్దార్లు నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతిరోజూ నివేదికలను పరిశీలించాలని ఆర్డీవో ఆదేశించారు. సర్వే ప్రక్రియ సజావుగా సాగేందుకు వీలుగా బూత్ స్థాయి సిబ్బందికి అవసరమైన దిశానిర్దేశం చేయాలన్నారు. ఈ కీలక సమావేశంలో తహశీల్దార్లు జక్కని నరేందర్, సురేష్, ఎస్ఐఆర్ ఇంచార్జ్ నరేందర్ రెడ్డితో పాటు వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి - తహసీల్దార్‌కు సీపీఐ వినతి

ఇల్లందకుంట, ప్రభాతవార్త:

హుజూరాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన స్థలం లేని నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ సీపీఐ నాయకులు బుధవారం ఇల్లందకుంట మండల తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి మాదారపు



రత్నాకర్ గౌడ్ మాట్లాడుతూ, మండలంలోని అనేక మంది నిరుపేదలు స్వంత ఇళ్ల స్థలాలు లేక అద్దె ఇళ్లలో, తాత్కాలిక నివాసాల్లో జీవనం సాగిస్తున్నారని అన్నారు. అలాంటి అర్హులైన కుటుంబాలను గుర్తించి వారికి ప్రభుత్వ భూములను కేటాయించాలని, ఇందిరమ్మ గృహ పథకం కింద ఇళ్ల మంజూరు చేసి ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. స్థలం లేని నిరుపేదలకు ప్రభుత్వ భూమిని గుర్తించి ఇంటి స్థలాలు కేటాయించడంతో పాటు గృహ నిర్మాణానికి అవసరమైన నిధులను విడుదల చేయాలని, ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సీపీఐ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రవి, సమ్మయ్య పలువురు తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి..

రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త :

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు గుప్పించి నేడు హామీలు అమలు చేయకుండా కాలం వెళ్ళబోస్తుందని జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి చెల్పూరి రాము అన్నారు. బుధవారం రైతులకు రూ.15,000 రైతు భరోసా, కౌలు రైతులకు రూ.15,000 కౌలు భరోసా, వ్యవసాయ కూలీలకు రూ.12,000 కూలీ భరోసా నిధులను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పెరుగుతున్న సాగు ఖర్చులు, ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల ధరల పెరుగుదలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. భూమి లేక కౌలుకు సాగు చేస్తున్న కౌలు రైతులు, వ్యవసాయ పనులపైనే ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి, అర్హులైన రైతులకు రూ.15,000 రైతు భరోసా, కౌలు రైతులకు రూ.15,000 కౌలు భరోసా, వ్యవసాయ కూలీలకు రూ.12,000 కూలీ భరోసా నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని ఆయన కోరారు. రైతులకు పంటల వారీగా గిట్టుబాటు ధరలు కల్పించడం, సకాలంలో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచడం, వ్యవసాయ రంగానికి అవసరమైన అన్ని రకాల సబ్సిడీలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో నిరక్ష్యం కొనసాగిస్తే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చెల్పూరి రాము హెచ్చరించారు. రైతాంగం హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ రైతు సంఘం నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు





బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ కు ఘన సన్మానం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణానికి చెందిన ఆకుల రాజేందర్ ఇటీవల బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడి గా నియామకం అయ్యారు. బుధవారం మండల



కేంద్రంలో మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజేందర్ ఇంకా ఉన్నత పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి, మున్నూరు కాపు సంక్షేమ సంఘం జమ్మికుంట అర్బన్ అధ్యక్షులు ఏబుషి శ్రీనివాస్, జిల్లా నాయకులు దాట్ల శ్రీనివాస్,కొలకాని రాజేందర్, పంతాటి రవీందర్, ఏబూసి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

పోల్సాని సురేష్ దశ దినకర్మ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:



జమ్మికుంట పట్టణానికి చెందిన పోల్సాని సమ్మారావు కుమారుడు సురేష్ ఇటీవల మృతి చెందిగా మృతి చెందిన పోల్సాని సురేష్ దశ దినకర్మ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి హాజరయ్యారు. మృతుని చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్),వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్లు,చింతల శ్రీనివాస్, కొలుగూరి సురేష్ ,బొద్దుల రవీందర్, వెంకటేష్,భాస్కర్,జానీ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందుకుంట తహసీల్దార్ గా మనోజ్ కుమార్..

ఇల్లందుకుంట, ప్రభాతవార్త:

హుజూరాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంట మండల నూతన తహసీల్దార్ గా మనోజ్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.



గతంలో పనిచేసిన తహసీల్దార్ భాస్కర్ అనారోగ్య కారణాలవల్ల సెలవులో ఉండగా, ఆయన స్థానంలో కరీంనగర్ అర్బన్ డిప్యూటీ తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న పి. మనోజ్ కుమార్ కు ఇంచార్జి బాధ్యతలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ ను పూల మొక్కలు, శాలువాలతో సన్మానించారు..

రామగుండం ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం ఎప్పుడూ..?

2018లో కేంద్రం ఆమోదం.. ఏడేళ్లుగా ముందుకు కదలని ప్రతిపాదన

60 వేల మంది కార్మికులకు అందని ప్రత్యేక వైద్యసేవలు

జిల్లా యంత్రాంగం నిరక్ష్యంపై స్వచ్ఛంద సంఘాల ఐక్యవేదిక ఆగ్రహం



గోదావరిఖని, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం 2018లోనే ఆమోదం తెలిపిన రామగుండం 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం ఇప్పటికీ ప్రారంభం కాకపోవడంపై రామగుండం స్వచ్ఛంద సంఘాల ఐక్యవేదిక ఆగ్రహం వ్యక్తం చేసింది. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బుధవారం నిరసన చేపట్టి, జిల్లా యంత్రాంగం తీరును నిరసించింది. ఐక్యవేదిక గౌరవ అధ్యక్షుడు మద్దెల దినేష్, ఉపాధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ మాట్లాడుతూ, పారిశ్రామిక ప్రాంతమైన రామగుండంలో వేలాది మంది కార్మికులు పనిచేస్తున్నప్పటికీ ఈఎస్ఐ ఆస్పత్రి లేకపోవడం దురదృష్టకరమన్నారు. 2018లో కేంద్ర ప్రభుత్వం ఆస్పత్రికి ఆమోదం తెలిపినా, గత ప్రభుత్వం సరైన స్థలాన్ని గుర్తించకపోవడంతో పనులు నిలిచిపోయాయని ఆరోపించారు. 2022లో సమాధుల సమీపంలోని డంపింగ్ యార్డు స్థలాన్ని ప్రతిపాదించగా, రహదారి సౌకర్యం లేక ఈఎస్ఐ అధికారులు తిరస్కరించారని తెలిపారు. 2023లో కేంద్ర ప్రభుత్వం నిబంధనలను సవరించడంతో మూడు ఎకరాల 30 గుంటల స్థలం ఉంటే సరిపోతుందని నిర్ణయించిందని, రాష్ట్ర ప్రభుత్వం 2025 జనవరి 8న అనుమతి ఇచ్చినా జిల్లా అధికారులు ఇప్పటికీ నిర్మాణ ప్రక్రియను ప్రారంభించలేదని విమర్శించారు. రూ.100 కోట్లతో ఆస్పత్రి నిర్మించేందుకు కేంద్రం సిద్ధంగా ఉన్నా అధికారులు నిరక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. రామగుండం ఈఎస్ఐ శాఖ పరిధిలో పెద్దపల్లి, మంచిర్యాల, జగిత్యాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు చెందిన 60 వేల మందికిపైగా కార్మికులు ఉన్నారని తెలిపారు. ఎన్టీపీసీ, సింగరేణి, ఆర్ఎఫ్సీఎల్, సిమెంట్ పరిశ్రమలు, ప్రైవేటు సంస్థలు, మున్సిపల్, బీడీ, నేత కార్మికులు ఈఎస్ఐ నిధులకు ప్రతి నెలా చందాలు చెల్లిస్తున్నప్పటికీ, వారికి తగిన వైద్యసేవలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర అనారోగ్యానికి గురైన కార్మికులు హైదరాబాద్, వరంగల్ వంటి నగరాలకు రిఫరల్పై వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని, రామగుండంలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని ప్రజా, కార్మిక, స్వచ్ఛంద సంఘాలను ఏకం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసనలో కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు ఎం. గౌస్, వై. లెనిన్, కంకటి రవి, బిళ్ల శ్రీదేవి, సరిత, లక్ష్మి ఎ, కొండూ రమాదేవి, కె. సుశీల, ఇమ్మడి శారద, మేకల శోభ, మండల శ్రీనివాస్, నజీర్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లులేని పేదల గుడిసెలను తొలగించడం కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గపు చర్య

సిపిఐ జాతీయ సమితి సభ్యులు కలవేన శంకర్,

సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం



పెద్దపల్లి, ప్రభాతవార్త: ఇండ్లులేని పేదల గుడిసెలను తొలగించడం కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గపు చర్య అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు కలవేన శంకర్ విమర్శించారు. బుధవారం సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అధ్యక్షతన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పెద్దపల్లి జిల్లా సమితి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మం జూరు చేయాలని, కాంగ్రెస్ 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపట్టారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జాతీయ సమితి సభ్యులు కలవేన శంకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన పేదలకు స్థలం కలిగిన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, అలాగే ఎలాంటి స్థలం లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్లులేని పేదలు గుడిసెలు వేసుకుంటే కాంగ్రెస్ వాటిని తొలగించడం దుర్మార్గమైన చర్య అని, దీనిపైన రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని నిలదీశారు. ప్రభుత్వం ఏర్పడి కాలం గడుస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, జూలై 1న కలెక్టరేట్ల ముట్టడి అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశామని సిపిఐ జాతీయ సమితి సభ్యులు కలవేన శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, జిల్లా కార్యవర్గ సభ్యులు గోశిక మోహన్, గౌతమ్ గోవర్ధన్, కనకరాజ్, సిపిఐ కార్పొరేటర్ మార్కాపూర్ సూర్య, కోడం స్వామి, లెనిన్, శేఖర్, ఎల్లయ్య, సాయి, తిరుమల, పెద్దపల్లి మండల పట్టణ కార్యదర్శులు రమేష్, నవీన్, జిల్లా కార్యదర్శి రేణిగుంట్ల ప్రీతం, మనోజ్ కుమార్, రాజయ్య, మోహన్, తోడుపునూరి రమేష్, కరీం, లక్ష్మ ణ్ పాల్గొన్నారు.

సింగరేణి అధికారుల డిమాండ్లు 100శాతం న్యాయమైనవి

వాటి సాధనకు కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం

బిజెపి నాయకులు కందుల సంధ్యారాణి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



సింగరేణి అధికారుల డిమాండ్లు 100శాతం న్యాయమైనవి, వాటి సాధనకు కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం అని బిజెపి నాయకులు కందుల సంధ్యారాణి హామీ ఇచ్చారు. మంగళవారం సీ ఎమ్ ఓ ఏ ఐ ఎస్సిసిఎల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆర్జీ 1 జీఎం కార్యాలయం ఎదుట సింగరేణి అధికారులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 3వ రోజుకు చేరుకున్న నేపథ్యంలో దీక్షా శిబిరాన్ని బిజెపి నాయకులు కందుల సంధ్యారాణి సందర్శించి సంఘీభావం తెలిపారు. దీక్షలో ఉన్న అధికారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బిజెపి నాయకులు కందుల సంధ్యారాణి మాట్లాడుతూ కోల్ ఇండియా, సింగరేణి రెండూ కేంద్ర ప్రభుత్వ బొగ్గు సంస్థలేనని, కోల్ ఇండియాలో అమలు చేసిన పే అప్గ్రేడేషన్, పీఆర్పీ, ఇతర అలవెన్సులు సింగరేణి అధికారులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. 3 ఏళ్లుగా పీఆర్పీ బకాయిలు పెండింగ్లో ఉంచడం అన్యాయమన్నారు. వేతన సవరణను తక్షణమే అమలు చేయడం, పదోన్నతులు పారదర్శకంగా, సకాలంలో కల్పించడం, ఖాళీ పోస్టులను భర్తీ చేయడం, వైద్య సదుపాయాలు, సంక్షేమ పథకాలను మెరుగుపరచడం వంటి న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఎమఒఏఐ, ఆర్జీ 1 ఏరియా నాయకులు కందుల సంధ్యారాణికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ దీక్షలో టీ అంజయ్య డిప్యూటీ జనరల్ మేనేజర్ జియాలజీ ఎక్స్ప్లోరేషన్ ఆర్జీ 1, జీ కుమారస్వామి డిప్యూటీ సూపరింటెండింగ్ ఇంజనీర్ జీడీకే 2 ఇంక్లైన్, శామ్యూల్ సర్వే ఆఫీసర్ జీడీకే సీఎం, కే అజయ్ సీనియర్ అండర్ మేనేజర్ జీడీకే 2 ఇంక్లైన్, సంజీవ రాజు జూనియర్ సర్వే ఆఫీసర్ ఎక్స్ప్లోరేషన్ ఆర్జీ 1, రాజ్కుమార్ జూనియర్ ఇంజనీర్ జీడీకే సీఎం, ఎస్ సాయి నహాల్ వెల్ఫేర్ ఆఫీసర్ జీడీకే 1 ఇంక్లైన్, లక్ష్మీ నగర్ బిజెపి మండల అధ్యక్షులు ఉరగొండ అపర్ణ, నాయకులు కొట్టే నరేష్, శిలారపు కళ్యాణ్, ఏరుకొండ తిరుపతి, అరవింద్, సంతోష్ పాల్గొన్నారు.

గాయపడిన గీతా కార్మికుడిని ఆదుకోవాలి

మాజీ ఎంపీటీసీ మోలుగూరి అంజయ్య గౌడ్

సుల్తానాబాద్,ప్రభాతవార్త: తాటి చెట్టుపై గీత తీస్తుండగా ప్రమాదవశాత్తు జారి పడిన గీతా కార్మికుడు గున్నాల శ్రీహరి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన శ్రీహరిని తొలుత కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు మాజీ ఎంపీటీసీ మోలుగూరి అంజయ్య గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన



గున్నాల శ్రీహరికి ప్రభుత్వం, గీతా కార్పొరేషన్ ద్వారా తక్షణమే ఎక్స్గ్రేషియా మంజూరు చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గున్నాల నారాయణ, మల్లేష్, నరేష్, సత్తయ్య, నాగపురి నాగరాజు, చిలువేరు శ్రీకాంత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు



ఒకేరోజు పలుసేవాకార్యక్రమాలతో

ఎన్టీపీసీ,ప్రభాతవార్త:



సమాజ సేవే ధ్యేయంగా లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని శతాబ్ది అధ్యక్షుడు మాచిడి మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక గాంధీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటి, ఒకటి, రెండో తరగతి విద్యార్థులకు సుమారు 60 స్టీల్ వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. చార్టర్డ్ అకౌంటెంట్స్ దినోత్సవం సందర్భంగా చార్టర్డ్ అకౌంటెంట్ పడాల సత్యనారాయణ గౌడ్, ట్యాక్స్ కన్సల్టెంట్ ఓల్లాల సురేష్లను సన్మానించారు. క్లబ్ ప్రధాన కార్యదర్శి పైడా సాయికుమార్ సతీమణి అపూర్వ జన్మదినం సందర్భంగా ఎన్టీపీసీ జ్యోతినగర్ సాయి సేవా సమితిలో సుమారు 200 మంది విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. రోడ్డు భద్రతపై అవగాహనలో భాగంగా మేడిపల్లి సెంటర్లో ట్రాఫిక్ సీఐ రాజేశ్వరరావు, ఎస్ఐ హరిశంకర్ పర్యవేక్షణలో హెల్మెట్ ధరించిన వాహనదారులకు బహుమతులు అందజేసి, హెల్మెట్ లేని వారికి హెల్మెట్లు పంపిణీ చేశారు. ప్రమాదంలో కాలు కోల్పోయిన ఓ నిరుపేద వికలాంగుడికి ఆర్థిక సహాయం అందించారు. డాక్టర్స్ డే సందర్భంగా జెమినీ హాస్పిటల్లో డాక్టర్ కె.టి.ఎఫ్. లక్ష్మీవాణి, డాక్టర్ వనజ రాపోల్, డాక్టర్ స్వాతిలను సన్మానించారు. పోస్టల్ వర్కర్స్ డే సందర్భంగా ఎన్టీపీసీ పీటీఎస్, మేడిపల్లి పోస్టాఫీసుల సిబ్బందిని, ఎస్బీఐ దినోత్సవం సందర్భంగా పీటీఎస్ ఎన్టీపీసీ ఎస్బీఐ శాఖ మేనేజర్ మాధవ్ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో క్లబ్ అధ్యక్షుడు మాచిడి మహేందర్ గౌడ్, కార్యదర్శి పైడా సాయికుమార్, మాజీ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, వల్లాల సురేష్, బండారి శ్రీనివాస్, పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్, భాస్కర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, జనార్దన్ గౌడ్, రవి గౌడ్, కుమార్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, రవిచంద్ర, చీర సంజీవరెడ్డి, రవీందర్ రెడ్డి తదితర సభ్యులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడుదాం

జూలపల్లి,ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని లయన్స్ క్లబ్ సభ్యులు రాంచందర్ పిలుపునిచ్చారు. లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వెంకట్రావుపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో "పర్యావరణ పరిరక్షణ ప్రజల బాధ్యత" కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతగా పుట్టిన రోజు నాడు ఒక మొక్క నాటి సంరక్షించాలని సూచించారు. ప్రతి ఇంటిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను, కవర్లను దూరం పెట్టాలని కోరారు. విధిగా బట్టతో తయారుచేసుకున్న సంచులను వాడాలని పేర్కొన్నారు. వర్యావరణం పట్ల అవగాహనతో ప్రజలు వ్యవహరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అశోక్ రాజ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సామాజిక సేవా కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ సేవలు మరువలేనివి

మున్సిపల్ చైర్ పర్సన్

వడ్లూరి సరిత శ్రీనివాస్

చొప్పదండి,ప్రభాతవార్త:



బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఆధ్వర్యంలో ఉదయం వాకర్స్ గ్రౌండ్ లో వాకర్స్ కి మధుమేహం పై అవగాహన కల్పించి వారికి మధుమేహం పరీక్షలు నిర్వహించారు. అనంతరం డాక్టర్స్ డే సందర్భంగా ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాల(హాస్పిటల్) చొప్పదండిలో నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా చొప్పదండి మున్సి పాలిటీ చైర్పర్సన్ వడ్లురి సరిత శ్రీనివాస్ ముఖ్య అతిథి మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉందని, సమాజంలో ప్రజలకు సేవ చేస్తున్న డిప్యూటి డి ఎం అండ్ హెచ్ ఒ డాక్టర్స్ రాజగోపాల రావు, కీర్తన, సురెందర్,మణీదివ్, అర్జున్ ప్రభుత్వ వైద్యులను డాక్టర్స్ డే సందర్భంగా సన్మానించారు. వారు చేస్తున్న సేవలను రక్తదానం ఉచిత కంటి శిబిరాలు, పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ పేద విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ని అభినందించారు. అనంతరం పోస్టల్ వర్కర్స్ డే సందర్భంగా చొప్పదండిలోని పోస్ట్ ఆఫీస్ లో పనిచేస్తున్న పోస్టల్ సిబ్బందిని సన్మానించారు.ఈరోజు చార్టెడ్ అకౌంటెంట్ డే సందర్భంగా చొప్పదండిలోని చార్టెడ్ అకౌంటెంట్ కట్ల అరుణ్ ను సన్మానించి వారికి ప్రోత్సాహం అందించడం జరిగింది. లయన్స్ఇంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా చొప్పదండి క్లబ్లో లోని సభ్యులు రెండు కార్యక్రమాలు చొప్పున 51 కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు వల్లాల జగన్ క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వల్లాల జగన్, కార్యదర్శి దూస రాము, కోశాధికారి సిరిపురం రాజు, డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ వల్లాల కృష్ణ హరి, డిస్టిక్ క్యాబినెట్ ట్రెజరర్ కొల్లూరి ఆనందం, డిస్టిక్ క్యాబినెట్ జైంట్ సెక్రెటరీ మహేశుని మల్లేశం, డిస్టిక్ జాయింట్ ట్రెజరర్ కొల్లూరి జితేందర్, మైక్రో క్యాబినెట్ సభ్యులు చింతల రవి, తొడుపునూరి లక్ష్మయ్య, తొడుపునూరి సత్యనారాయణ, నలుమాచు సుధాకర్, రాజేష్ పవర్, గొల్లపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సాగులో సమగ్ర సస్యరక్షణ చర్యలు అవసరం

వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రియదర్శిని

చొప్పదండి,ప్రభాతవార్త:



రైతులు చేసే వ్యవసాయ సాగులో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రియదర్శిని కోరారు. ఈ మేరకు బుధవారంచొప్పదండి డివిజన్ ఆత్మ బ్లాక్ ఫార్మర్స్ అడ్వైజరీ కమిటీ మీటింగ్ చొప్పదండి రైతు వేదిక నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చొప్పదండి వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రియదర్శిని మాట్లాడుతూ ఆత్మ ద్వారా 202627 సంవత్సరం కు కరీంనగర్ జిల్లాకు రూపాయలు 19.392 లక్షలు కేటాయించడం జరిగిందని తెలిపారు. వీటిలో చొప్పదండి డివిజన్ కు మండలానికి ఐదు చొప్పున 15 క్షేత్ర ప్రదర్శనలు, మూడు శిక్షణా కార్యక్రమాలు, రెండు పొలంబడి కార్యక్రమాలు నిర్వహించుటకు నిధులు కేటాయించారన్నారు. వీటిలో ముఖ్యంగా సమగ్ర సస్యరక్షణ చర్యలు, పంట మార్పిడి, వరి పంటలో సన్న రకాల సాగు, ఎరువులు యాజమాన్యం పై శిక్షణ కార్యక్రమాల క్షేత్ర ప్రదర్శనలు నిర్వహించుటకు అంగీకారం తెలుపబడినది పొలంబడిలో భాగంగా పత్తి, వరిలో సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించుటకు నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆత్మ డివిజన్ అడ్వైజరీ కమిటీ ఆమోదంతో జిల్లా అధికారికి అనుమతి కొరకు పంపించి, కలెక్టర్ ద్వారా ఆమోదం పొందిన తర్వాత ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని వ్యవసాయ సహాయ సంచాలకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి బ్లాక్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, జిల్లా సభ్యులు బండారి భువన్ కుమార్ , రామడుగు గంగాధర చొప్పదండి మండల వ్యవసాయ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు, ఆత్మ బిటియం, ఏటీఎం లు పాల్గొన్నారు.

మహిళా సంఘ భవనానికి భూమి పూజ చేసిన సర్పంచ్ లక్ష్మి

చొప్పదండి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో ఐ కె పి మహిళా సంఘ భవన నిర్మాణానికి బుధవారం సర్పంచ్ లక్ష్మి భూమయ్య భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వార్డ్ సభ్యులు ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ అధికారులు, ఐ కె పి మహిళా సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు గ్రామస్థులు పాల్గొన్నారు.మహిళా సంఘాలకు శాశ్వత వసతి కల్పించే ఈ భవనం నిర్మాణం మహిళల సాధికారతకు, సంఘాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుంది అన్నారు.ఈ అభివృద్ధి కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైన సందర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర, ప్రభాత వార్త :



ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం మధురానగర్ లో రూ.30 లక్షలతో ఆధునీకరించిన ఆర్టీసీ బస్టాండ్ ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత బిఆర్ఎస్ పాలనలో ఆర్టీసీని పట్టించుకున్న వారు లేరని గుర్తు చేశారు. గంగాధర బస్టాండ్ అధ్వానంగా ఉండేదని, కనీసం బస్సులు కూడా బస్టాండులోకి వెళ్లలేదని గుర్తు చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత బస్టాండ్ ఆధునికరణ కోసం కృషి చేసినట్లు పేర్కొన్నారు. బస్టాండ్ మట్టూ సీసీ రోడ్డు, ఆధునిక మరుగుదొడ్లు, ప్రయాణికులు కూర్చోవడానికి అనవుగా కుర్చీలు ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ఆర్టీసీ బస్సులు బస్టాండులోకి వచ్చేలా చర్యలు చేపట్టారు.ఈ విద్యాసంవత్సరం నుండి గంగాధర మండల పరిధిలో చదువుతున్న అనేక మంది విద్యార్థుల సౌకర్యార్థం బస్ పాస్ కౌంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.రానున్న రోజుల్లో బస్టాండు అభివృద్ధి కి మరింత కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ యం శ్రీ భూపతిరెడ్డి,డిపో మేనేజర్ విజయ మాధురి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి మహేందర్, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు ముద్దం నగేష్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్,సర్పంచ్లు వేముల భాస్కర్, రాచమల్ల రవి,లింగాల లింగయ్య,రేండ్ల శ్రీనివాస్ ,బీర్ల ఆనందం, చిందం ఆంజనేయులు, బారాజు ప్రభాకర్ రెడ్డి, పురమల్ల మనోహర్ ,మాజీ జెడ్పిటిసి సత్తు కనకయ్య, పడాల రాజన్న,కంకణాల రాజగోపాల్ రెడ్డి, గునుకొండ బాబు, వేముల అంజి, సాగి అజయ్ రావు, మేర్జ కొండయ్య, కర్ర బాపురెడ్డి, బైరిశెట్టి సంపత్,అట్ల శేఖర్ రెడ్డి, ఆరె రాజశేఖర్, గుడి ప్రవీణ్ రెడ్డి, కడారి కనకయ్య, గుండావేణి తిరుపతి, కొలిపాక మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన తాసిల్దార్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

రామడుగు, ప్రభాతవార్త :



ఇటీవల రామడుగు నూతన తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిననూతన దాసరి రాజు ను బుధవారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి హరీష్, సర్పంచ్లు. ద్యావ అనంతరెడ్డి , వీర్ల నర్సింగరావు , నరేందర్ రెడ్డి,ఎండి మోహజ్, అంజన్ కుమార్, కత్తి మధు, ఈశ్వర్. ఉపసర్పంచులు. మనీష్, బండారి పరశురాములు, అరుణ్ భగత్.నాయకులు పంజాల శ్రీనివాస్, భువన్ కుమార్, స్వామి, బాబు,పూసాల వేణు, బిట్టు, మడ్డి ఆంజనేయులు. తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త

మటన్ షాప్ యాజమానుల సంఘం ఏకగ్రీవం

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండిమటన్ షాప్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నికలు బుధవారం జరగగా ఏకగ్రీవం అయ్యాయి.అధ్యక్షులుగా ఇరుమాండ్ల లచ్చయ్య, ఉపాధ్యక్షులు గా జాతరగొండ సతీష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతు వ్యర్థాలను బయటపడి వేయకుండా మున్సి పాలిటీ శుభ్రంగా ఉంచుకోవాలిఅదేవిదంగా మటన్ షాప్ లకు రోడ్డు కు శెటర్స్ వేసి నీటి సదుపాయాలు కలిపించాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజన్నల రాజు, మాజీ అధ్యక్షులు గుంటి రాజుమల్లు, కచ్చు సతీష్, కచ్చు శ్రీను, కచ్చు రాజు, అనిల్, గట్టయ్య, తొంటి కుమార్, గుంటి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవకు పెట్టింది పేరు తూడి లచ్చన్న

పెద్దమ్మ గుడి నిర్మాణానికి 20వేల విరాళం

రామడుగు,ప్రభాతవార్త:



సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్న చొప్పదండి నియోజకవర్గ సామాజిక సేవా వేత్తలు తూడి లచ్చన్న ముదిరాజ్రామడుగు ముదిరాజ్ కులస్థులు నిర్మిస్తున్న పెద్దమ్మ గుడి నిర్మాణం కోసం సామాజిక సేవకులు తూడి లచ్చన్న ముదిరాజ్ బుధవారం 20,000 రూపాయలు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా ముదిరాజ్ కులస్థులు, పెద్దమనుషులు ,పలువురు ప్రముఖులు పాల్గొని, వారి సేవా భావాన్ని అభినందించారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలందరి పై ఉండాలని తూడి లచ్చన్న కోరారు.

మార్కెట్ సమస్యలపై ఎమ్మెల్యే ను కలిసిన చైర్మన్ మహేష్

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్ప దండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యంను బుధ వారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, 5వ వార్డు కౌన్సిలర్ వడ్లూరి అనూష శ్యామ్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలుతెలిపారు. నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు,మార్కెట్ కమిటీ సమ స్యలు, వార్డులో చేపట్టాల్సిన పనులపై ఎమ్మెల్యేతో చర్చించామని మహేష్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ తెలిపారు.

నెరవేరిన కొత్తపేట ప్రజల చిరకాల వాంఛ

కొత్తపేటకు బస్సు ప్రారంభం

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి / ప్రభాతవార్త





ప్రతి పల్లెకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.చందుర్తి మండలంలోని కొత్తపేట గ్రామానికి వేములవాడ డిపో నుంచి నూతన ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం జెండా ఊపి బస్సు సర్వీస్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమానికే అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. కొత్తపేట గ్రామం ఏర్పడిన నాటి నుంచి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి వారి సహకారంతో ఈ నూతన బస్సు సర్వీస్‌ను ప్రారంభించామన్నారు.కొత్తపేట నుంచి రుద్రంగి మీదుగా వేములవాడ వరకు ప్రజలు కోరుకున్న సమయాల్లో బస్సు నడిచేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ సర్వీస్‌తో విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు, వృద్ధులు, వ్యాపారులు, భక్తులు ఎంతో ప్రయోజనం పొందనున్నారని చెప్పారు. గ్రామానికి బస్సు సౌకర్యం రావడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.వేములవాడ నుంచి ఇప్పటికే ముంబై, భద్రాచలం, కాలేశ్వరం, యాదగిరిగుట్ట వంటి పుణ్యక్షేత్రాలకు బస్సు సర్వీసులు అందుబాటులోకి తీసుకువచ్చామని, త్వరలోనే వేములవాడ నుంచి బాసరకు కూడా నూతన బస్సు సర్వీస్ ప్రారంభిస్తామని వెల్లడించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరిన్ని రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.కొత్తపేట గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. త్వరలోనే గ్రామానికి నూతన రహదారి, వంతెన నిర్మాణం చేపడతామన్నారు. మహిళా సమైక్య సంఘానికి రూ.10 లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. అలాగే ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో కొత్తపేట గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, ఇల్లు లేని అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామన్నారు.రానున్న రోజుల్లో కొత్తపేట గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో ఆర్టీసీ డిపో మేనేజర్ బోనాల శ్రీనివాస్, సర్పంచ్ లు నరేష్, గండి నారాయణ రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొట్టె ప్రభాకర్ నాయకులు చింతపంటి రామస్వామి, పులి సత్యం, ఆర్టీసీ పీఆర్వో శ్రీనివాస్ గ్రామస్తులు పాల్గొన్నారు.

వేములవాడ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు

పలువురు మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వైద్యులను సన్మానించిన సంఘం నాయకులు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త



జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా వేములవాడ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వైద్యులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వేమువాడ పట్టణ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొయినేని బాలయ్య ఆధ్వర్యంలో మున్నూరు కాపు కళ్యాణ మండపంలో పలువురు మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వైద్యులకు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ... సమాజ ఆరోగ్య పరిరక్షణలో వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమని, తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవ చేస్తున్న డాక్టర్ల సేవలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులను సన్మానించడం ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రామతీర్థపు మాధవి రాజు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుమన్, పలువురు వైద్యులు, మున్నూరు కాపు సంఘం సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

కోనరావుపేట పీహెచ్‌సీలో సౌకర్యాల కలిపించాలి

30 పడకల ఆసుపత్రి వెంటనే అందుబాటులోకి

తేవాలని సిపిఎం డిమాండ్

ప్రభాత వార్త కోనరావుపేట



కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సిపిఎం జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి నాయకురాలు జవాజీ విమలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో తగిన వైద్య సదుపాయాలు లేకపోవడంతో మంగళవారం రోజు ఓ యువకుడు ఆక్సిజన్ అందక మృతి చెందిన ఘటన నేపథ్యంలో ఆస్పత్రిని సందర్శించడం జరిగిందని ఆసుపత్రిలో ఉన్న సమస్యలను పరిశీలించి, వైద్య సదుపాయాలు, సిబ్బంది కొరత, అత్యవసర చికిత్సా పరికరాల లేమిపై ఆందోళన వ్యక్తం చేశారు.వేములవాడ నియోజకవర్గంలో పెద్ద మండల కేంద్రంగా ఉండటంతో పాటు మండలంలోని 28 గ్రామాల ప్రజలు వైద్య సేవల కోసం ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తుంటారని ఉన్నారు.అయితే ఆసుపత్రిలో సరిపడా సిబ్బంది, ఆక్సిజన్ సదుపాయాలు, అత్యవసర వైద్య పరికరాలు లేకపోవడం వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఇప్పటికైనా వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎంపీ బండి సంజయ్ చొరవ తీసుకుని కోనరావుపేట పీహెచ్‌సీలో నెలకొన్న సమస్యలు ప్రహరీ గోడ, ఆసుపత్రిలో సానిటేషన్, కోతుల బెడద తొలగించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే మండల కేంద్రంలో ప్రతిపాదిత 30 పడకల ఆసుపత్రిని త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు చేపట్టకపోతే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించడంతో పాటు కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు.

భీమేశ్వర ఆలయ హుండీ లెక్కింపు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో గత 13 రోజులుగా స్వామివారికి వచ్చిన హుండీని బుధవారం లెక్కించారు. నగదు రూపంలో 66,50,742 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఈవో రమాదేవి తెలిపారు. అదేవిధంగా మిశ్రమ బంగారం 036 గ్రాములు, మిశ్రమ వెండి 4కిలోల 100 గ్రాములు వచ్చినట్లు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు ఆలయ ఈవో ఎల్.రమాదేవి, కరీంనగర్ ఎసి ఆఫీస్ పరిశీలకులు రాజమౌళి, డిఈఓ భాస్కర శర్మ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీసు సిబ్బందితోపాటు శివరామకృష్ణ భజన మండలి వారు పాల్గొన్నారు.



చందుర్తి లో నకిలీ 500 నోటు ప్రత్యక్షం

చందుర్తి / ప్రభాతవార్త



చందుర్తి మండల కేంద్రంలో నకిలీ 500 నోటు ప్రత్యక్షమైంది, మండలంలో ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతులు భూమి కొనుగోలు చేసి ఆట్టి డబ్బులను స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంకులో డిపాజిట్ చేస్తుండగా బ్యాంకు సిబ్బంది నకిలీ నోటులో గుర్తించి సదరు వ్యక్తికి అప్పగించారు, 10 లక్షల రూపాయలను బ్యాంకు లో జమ చేస్తుండగా నకిలీ నోటు బయటపడింది, బ్యాంకు అధికారులు కెమెరా లైట్ ద్వారా నకిలీ నోటును గుర్తించారు, ఇది ఇలా ఉంటే ఎన్ని నకిలీ నోట్లు మండలంలో చేలామణి అవుతున్నాయో అని పలువురు భయపడుతున్నారు,

కోనాయిపల్లిలో ఘనంగా పోచమ్మ-ఎల్లమ్మ బోనాల పండుగ

పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త



వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన కోనాయిపల్లిలో పోచమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లి బోనాల మహోత్సవం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డ్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, స్థానిక కౌన్సిలర్ మూడపెల్లి నీలమ్మతో కలిసి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, పశుసంపద చల్లగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వార్డ్ ప్రజలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

గ్రహణం వీడిన నిర్మాణం..!

ధర్మారం గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: పెట్టకే నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి గ్రహణం వీడింది. గత పాలకవర్గంలో పాత భవనాన్ని కూల్చివేసి కొత్త భవన నిర్మాణానికి ఏర్పాటు చేయగా, కొన్ని అభ్యంతరాల మేరకు నిర్మాణం పనులు నిలిచిపోయాయి. ప్రస్తుతం కొత్త పాలకవర్గం తగ్గాలి చేపట్టిన సందర్భంగా పాత పంచాయతీ భవన స్థలంలోని నూతన భవన నిర్మాణం పనులు ఏర్పాటుకు అడుగులు పడింది. పునరావుపేట మండలం ధర్మారం నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి సర్పంచ్ మిరియాల్కర్ బాలాజీ భూమి పూజ చేశారు. గతంలో ఇదే స్థలంలో ప్రభుత్వ నిబంధన కొలతల ప్రకారం స్థలం సరిపోకపోవడంతో, అధికారులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. అవే నిధులతో సిరిసిల్ల కోనరావుపేట రహదారి ప్రాంతంలో అనువైన స్థలంలో భవన నిర్మాణం చేపట్టేందుకు గ్రామస్తుల ముగ్గు చూపినప్పటికీ అధికాస్త కార్యరూపం దాల్చలేదు. దీంతో నేను శంకుస్థాపన చేయడంతో కొత్త గ్రామపంచాయతీ నిర్మాణానికి మోక్షం లభించింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెలిశాల శ్రీనివాస్,వార్డ్ సభ్యులు కీసరి కావేరి, పొన్నం లక్ష్మి, తంగళ్ళపల్లి సంధ్య, నక్క పర్వరాములు, గంగుల ప్రశాంత్, దువ్వల అజయ్, పంచాయతీ సెక్రెటరీ మనిషా, గ్రామస్తులు పాల్గొన్నారు.



మంథని అభివృద్ధే లక్ష్యం ముందుకు సాగుతాం

మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ అభివృద్ధి ధ్యేయంగా తాము ముందుకు సాగుతామని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మంథని పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పాలకవర్గ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బస్ స్టాండ్, 4వే రోడ్డు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా బస్ స్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం చేపడుతున్న ప్లాట్‌ఫారమ్‌ల విస్తరణ, సి.సి. రోడ్డు నిర్మాణ పనులు, 4వే రోడ్డు విస్తరణ పనులు, అలాగే నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించి, పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ, సహకారంతో మంథని పట్టణం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. రోడ్ల విస్తరణ, ఆధునిక మోలిక వసతుల కల్పనతో మంథని ఒక ఆదర్శ పట్టణంగా రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో బస్ స్టాండ్ అభివృద్ధి పనులు జరుగుతున్నయని. ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు ప్లాట్‌ఫారమ్‌ల విస్తరణ, సి.సి. రోడ్డు నిర్మాణం, ఇతర మోలిక వసతుల అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు నూకల కమల్, మద్దికట్ల స్రవంతి రమేష్ బాబు , మారుపాక నిహారిక ,పెంటరి రాజు, కాంగ్రెస్ నాయకులు జంబోజు సమ్మయ్య, లైశెట్టి రాజు, ఎరుకల రమేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి

బీసీ ఓబీసీ అసోసియేషన్ ఏరియా జనరల్ సెక్రెటరీ సాంబయ్య

రామగిరి ప్రభాతవార్త



సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సింగరేణి బిసి ఓబిసి అసోసియేషన్ ఏరియా జనరల్ సెక్రటరీ నాగే ళ్లి సాంబయ్య అన్నారు. బుధవారం రామగుండంఆర్.జి త్రీ అండ్ ఏపీఏ సీఎంఓఏ ఆధ్వర్యంలో జిఎం కార్యాలయం ఎదుట అధికారులు చేపట్టిన మూడవరోజు రిలే నిరాహార దీక్ష సందర్భంగా సింగరేణి బిసి అండ్ ఓబిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా బీసీ ఓబీసీ అసోసియేషన్ ఏరియా జనరల్ సెక్రెటరీ నాగేల్లి సాంబయ్య మాట్లాడుతూ అధికారుల న్యాయమైన కోరికలను డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సింగరేణి కంపెనీలో ఉన్న ఉద్యోగులందరూ యాజమాన్యం అంటేనే అధికారులు అనుకున్నారని కానీ ఆ అధికారులకే పూర్తిస్థాయిలో న్యాయం జరగడం లేదని స్వయంప్రతిపత్తి కలిగిన సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యం ఎక్కువైందన్నారు. అధికారులకు సంబంధించిన ఆర్థిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిసి లైజన్ ఆఫీసర్ కిషన్ నాయకులు దేవ శ్రీనివాస్, బత్తుల రమేష్, జక్కుల దామోదర్ రావు ఉయ్యాల కుమార్, ఇసంపల్లి రమేష్ బుడిగ క్రాంతి చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, గీరవేణి కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై చెత్త వేసిన దుకాణదారులకు జరిమానా విధించిన కమిషనర్

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపాలిటీ పరిధిలో షాపుల ముందు చెత్త వేసిన షాపు యజమానులకు బుధవారం మున్సిపల్ కమిషనర్ మనోహర్ జరిమానా విధించారు. మున్సిపల్ పారిశుధ్య విభాగం అధికారులు తనిఖీలు నిర్వహించగా, పలు షాపుల వారు ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై, ఫుట్‌పాత్‌లపై చెత్త వేయడం గుర్తించి మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు అక్కడికక్కడే జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మనోహర్ మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని కాపాడటం ప్రతి పౌరుడు, వ్యాపారస్తుడి బాధ్యత అని అన్నారు . అన్ని వాణిజ్య సముదాయాలు తమ షాపు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని , డస్ట్‌బిన్లు వాడాలి. రోడ్లపై చెత్త వేస్తే మున్సిపల్ చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. మళ్లీ మళ్లీ నిబంధనలు ఉల్లంఘించే వారిపై అధిక జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అంగన్‌వాడీ కేంద్రానికి సొంత భవనం నిర్మించాలని కార్పొరేటర్ వెంగళ బాపు విజ్ఞప్తి

ఎన్టీపీసీ,ప్రభాతవార్త:



రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని రెండో డివిజన్‌లో అంగన్ వాడీ కేంద్రం అద్దె భవనంలో కొనసాగుతుండటంతో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కార్పొరేటర్ వెంగళ బాపు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు జిల్లా శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారికి వినతిపత్రం అంద జేశారు. కేంద్రానికి సొంత భవనం లేకపోవడంతో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల నిర్వహణలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. అద్దె భవనం సరిపడా సౌకర్యాలు లేకపోవడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.ప్రస్తుతం ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలంలో అంగన్‌వాడీ కేంద్ర భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు మెరుగైన సేవలు అందించాలంటే శాశ్వత భవనం అత్యవసరమని వినతిపత్రంలో పేర్కొన్నారు. సంబంధిత అధికారులు స్పందించి త్వరితగతిన భవన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ విజ్ఞప్తి చేశారు.

మల్లన్న సన్నిధిలో భక్తులపై తేనెటీగల దాడి

108 అంబులెన్స్ లో హాస్పటల్ తరలింపు

ఓదెల, ప్రభాతవార్త:భక్తులపై తేనెటీగల దాడి 108 అంబులెన్స్ను హాస్పటల్ తరలించి చికిత్స అందిస్తున్న సంఘటన చోటు చేసుకుంది వివరాలకు వెళ్తే పెద్దపల్లి జిల్లాలోని అతి పెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో బుధవారం జాతర దినం కావడంతో స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు బోనాలు వంట చేసే క్రమంలో కట్టెల పొగ ఎక్కువ రావడంతో పైన ఉన్న తేనె తేట్టకు తగిలి తేనెటీగలు భక్తులపై దాడి చేయడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దర్శనం కోసం వచ్చిన భక్తులపై ఒక్కసారిగా తేనెటీగల గుంపు విరుచుకుపడటంతో ఆలయ పరిసర ప్రాంతం క్షణాల్లోనే భయాందోళనకు గురైంది. భక్తులు ప్రాణభయంతో పరుగులు తీయడంతో ఆలయ పరిసరాలు గందరగోళంగా మారాయి.కొంతమంది భక్తులు పరదలు కప్పుకొని పరుగులు తీయడం మరి కొంతమంది తమ వాహనాల్లో దాక్కున్నారు మరికొందరు రోడ్డుపై తనకున్నటువంటి వస్త్రాలను కప్పుకొని ప్రాణ భయంతో గజ గజ లాడిపోయారు కొంతమంది పై విరుచుకు పడడంతో పరిస్థితి తీవ్రంగా మారిందికరీంనగర్ నుంచి కుటుంబ సమేతంగా స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులతో పాటు అక్కడే ఉన్న పలువురిపై తేనెటీగలు ఒకేసారి దాడి చేశాయి. ఈ ఘటనలో ఆరు నెలల పసికందుతో సహా సుమారు 20 మంది గాయపడినట్లు సమాచారం. చిన్నారిపై కూడా తేనెటీగలు దాడి చేయడంతో అక్కడున్న వారంతా తీవ్ర ఆందోళనకు గురయ్యారు.సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ నరేష్, పైలట్ రాజేందర్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని బాధితులకు ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం క్షతగాత్రులను కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యులు వారికి చికిత్స అందిస్తున్నారు.

మంథని వార్త

వైద్యుల సేవలు సమాజానికి ఆదర్శం

మంథనిలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

మంథని రూరల్ ప్రభాతవార్త:



జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో వైద్యులు, వైద్య సిబ్బంది కేక్ కట్ చేసి జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంచుకుని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ, వైద్య వృత్తి కేవలం ఉద్యోగం కాదని, ప్రజల ప్రాణాలను కాపాడే గొప్ప సేవ అని అన్నారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రతి వైద్యుడి బాధ్యత అని పేర్కొన్నారు.అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ మంథని వారు సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ రాజేష్, డాక్టర్ మొలుగూరి వెన్నెల, డాక్టర్ ఆకాంక్ష, డాక్టర్ రవళి లను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ క్లబ్ ఆఫ్ మంథని అధ్యక్షుడు మేడగోని వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ పెండ్రు సుమంత్ రెడ్డి, ఆప్తల్మిస్ట్ పూదరి దత్తా గౌడ్, బుద్ధర్తి సతీష్ కుమార్, రాజేశ్వర్ రావు పాల్గొని వైద్యులను అభినందించారు. వారు మాట్లాడుతూ సమాజ ఆరోగ్య పరిరక్షణలో వారి సేవలు ఎనలేనివని కొనియాడారు. వైద్యులు నిరంతరం సేవాభావంతో ప్రజలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీటీసీ కౌన్సిల్లర్ సత్యానందం, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొని వైద్యులకు జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

అంగన్వాడి పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

కౌన్సిలర్ స్రవంతి రమేష్ బాబు

మంథని ప్రభాతవార్త:



ప్రభుత్వం అంగన్వాడి పాఠశాలలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని పాఠశాల లను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని 4వ వార్డు కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు అన్నారు బుధవారం గంగాపురి అంగన్వాడీ కేంద్రంలో తల్లులు, గ్రామ పెద్దలతో అవగాహన సమావేశం నిర్వహించగా .ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రత సమతుల్య ఆహారం యొక్క ప్రాముఖ్యతపై తల్లులకు అవగాహన కల్పించారు.అనంతరం చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న బాలామృతం, గుడ్లు, పాలు పంపిణీ చేశారు. అలాగే పిల్లల బరువు, ఎత్తు కొలిచి వారి ఎదుగుదలను పరిశీలించారు .ఆరోగ్యవంతమైన చిన్నారులే మన సమాజానికి బలమైన భవిష్యత్తు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, తల్లులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం కావాలి

డీఎస్పీ కే. పురుషోత్తం రెడ్డి

ఆదర్శ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన సదస్సు

3ఆర్ ఫార్ములాను పరిచయం చేసిన లయన్స్ క్లబ్

అధ్యక్షుడు కుమార్

గొల్లపల్లి, ప్రభాతవార్త:



యువత, విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే ప్రతి ఒక్కరి లక్ష్యంగా ఉండాలని జగిత్యాల డీఎస్పీ కే. పురుషోత్తం రెడ్డి పిలుపునిచ్చారు. గొల్లపల్లి మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఆదర్శ పాఠశాలలో బుధవారం నిర్వహించిన మాదకద్రవ్యాల నిర్మూలన – అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.సదస్సుకు ముందు విద్యార్థులతో కలిసి మండల కేంద్రంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు డ్రగ్స్ వ్యతిరేక గీతానికి ప్రదర్శించిన నృత్యం ఆకట్టుకుంది.డీఎస్పీ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ, సరదాగా ప్రారంభమయ్యే మత్తు పదార్థాల అలవాటు చివరకు జీవితాలను నాశనం చేస్తుందని అన్నారు. డ్రగ్స్ రవాణా, విక్రయాలు, వినియోగంపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద అత్యంత కఠిన చర్యలు ఉంటాయని, ఒకసారి కేసు నమోదైతే ప్రభుత్వ ఉద్యోగాలు, పాస్‌పోర్ట్, విదేశీ అవకాశాలు



కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యాసంస్థల పరిసరాల్లో ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు లేదా డయల్100, 1098కు సమాచారం అందించాలని, సమాచారదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడు బొమ్మన కుమార్ మాట్లాడుతూ, సమాజ మార్పు కోసం చేపట్టిన తొలి కార్యక్రమాన్ని విద్యార్థులతో ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 3ఆర్ ఫార్ములా గురించి వివరించారు మత్తుకు బానిస కాకండి... జీవితాన్ని గెలవండి అంటూ విద్యార్థులకు ప్రేరణనిచ్చారు.ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి మాదకద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక దుష్పరిణామాలను వివరించగా, లీడ్ ఇండియా కోఆర్డినేటర్ తాడూరు శ్రీనివాస్ ఆచార్య వ్యక్తిత్వ వికాసంపై ప్రసంగించారు. అనంతరం డీఎస్పీ ఆధ్వర్యంలో విద్యార్థులందరితో మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. వ్యాసరచన, క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల నీరజ, ఉపసర్పంచ్ గురిజెల బుచ్చిరెడ్డి, డీడబ్ల్యూఓ భాస్కర్, ధర్మపురి సీఐ ఎ. రామ్ నరసింహారెడ్డి, గొల్లపల్లి ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి, ప్రోగ్రామింగ్ చైర్మన్ చాడ సత్తయ్య, డీసీజేహెచ్ లయన్ ముస్కు కరుణాకర్ రెడ్డి, లయన్స్ క్లబ్ కార్యదర్శి మహంకాళి చంద్రశేఖర్, కోశాధికారి సట్ట సురేష్, ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకరి రవి, వైద్యాధికారి శ్రీకాంత్, ఉపాధ్యాయులు, లీడ్ ఇండియా, షీ టీం, మహిళా సాధికారత, సఖీ సంస్థల ప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.

సరిహద్దులు దాటిన డిజిటల్ ప్రేమ..!

ఇన్‌స్టాగ్రామ్ పరిచయం.. గొల్లపల్లి వరకు చేరిన ప్రేమకథ

కర్ణాటక పోలీసుల రాకతో వెలుగులోకి ఘటన

గొల్లపల్లి, ప్రభాతవార్త:

సోషల్ మీడియా వేదికగా ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి, చివరకు రెండు రాష్ట్రాల పోలీసుల జోక్యానికి దారితీసిన ఘటన జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో బుధవారం వెలుగులోకి వచ్చింది.పోలీసుల సమాచారం మేరకు, గొల్లపల్లి మండలానికి చెందిన ఓ యువకుడికి కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఓ యువతితో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం ఏర్పడింది. కొంతకాలానికి ఆ పరిచయం ప్రేమగా మారడంతో ఇద్దరూ కలిసి గొల్లపల్లి మండలంలో నివాసం ఉంటున్నట్లు సాంకేతిక సమాచార వ్యవస్థతో తెలుసుకున్నారు.ఇదిలా ఉండగా, యువతి కనిపించడం లేదని ఆమె కుటుంబ సభ్యులు కర్ణాటకలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో యువతి మైనర్ అని పేర్కొన్నట్లు సమాచారం. దీంతో కేసు నమోదు చేసిన కర్ణాటక పోలీసులు సాంకేతిక ఆధారాల సహాయంతో యువతి గొల్లపల్లి మండలంలో ఉన్నట్లు గుర్తించారు.

విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

పెగడపల్లి, ప్రభాత వార్త:



మండలంలోని నంచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జగిత్యాల జిల్లా పోలీసు అధికారి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పెగడపల్లి ఎస్సై ఈ. కిరణ్ కుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తెలియని వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు, బ్యాంకు సమాచారం, రహస్య సంఖ్యలు వెల్లడించవద్దని, అనుమానాస్పద ఫోన్ కాల్స్, సందేశాలు, నకిలీ వెబ్‌సైట్లు, మోసపూరిత లింకుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా మోసానికి గురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వార్డ్ సభ్యత్వానికి రాజీనామా చేసిన శోభన్

సారంగాపూర్ ప్రభాత వార్త:

సారంగాపూర్ మండలంలోని బట్ట పెల్లి గ్రామానికి చెందిన ఐదో వార్డ్ సభ్యుడు పూడూరి శోభన్ తన వ్యక్తిగత కారణాలతో రాజీనామా పత్రాన్ని బుధవారం ఎంపీడీవోకు సమర్పించారు

జూలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

– ఎస్ఎఫ్ఐ డిమాండ్ జిల్లాల ప్రశాంత్ ఎస్ఎఫ్ఐ

పెద్దపల్లి జిల్లా కార్యదర్శి

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు,కళాశాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ జూలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలు విద్యార్థుల భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు.ముఖ్యంగా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (ఎం ఎల్ టి)కోర్సుకు సంబంధించిన ఉపాధ్యాయుడు లేకపోవడం వల్ల ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు అడ్మిషన్లు నిలిపివేయడం,అలాగే సెకండ్ ఇయర్ విద్యార్థులకు ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ (టి సి) ఇస్తామని చెప్పి ఇతర కళాశాలలకు వెళ్లాలని ఒత్తిడి చేయడం అనేది తీవ్రంగా ఖండించదగిన చర్య అని పేర్కొన్నారు.ఇలాంటి పరిస్థితులు విద్యార్థుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నాయని,దీనికి బాధ్యులైన కళాశాల ప్రిన్సిపాల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే ఎం ఎల్ టి కోర్సును పూర్తిగా రద్దు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ,ఈ కుట్రను వెంటనే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు.కళాశాలలో ఎం ఎల్ టి కోర్సును కొనసాగిస్తూ,తక్షణమే సంబంధిత ఉపాధ్యాయుడిని నియమించి విద్యార్థులకు బోధన ప్రారంభించాలని విద్యాశాఖ అధికారులను కోరారు.అదేవిధంగా కళాశాలలో తాగునీటి సదుపాయం కల్పించాలని కూడా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నరేష్,సాయి చరణ్,అభివర్ధన్,రితిష్, నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

సిగ్నల్ లేక బీఎస్ఎన్ఎల్ వినియోగదారుల అవస్థలు

పది రోజులుగా నిలిచిన మొబైల్, ఇంటర్నెట్ సేవలు..

ప్రత్యామ్నాయ నెట్‌వర్క్‌ల వైపు మొగ్గు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండలంలో గత పది రోజులుగా బీఎస్ఎన్ఎల్ మొబైల్ సిగ్నల్, ఇంటర్నెట్ సేవలు సరిగా అందుబాటులో లేకపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మొబైల్ కాల్స్ చేయలేకపోవడం, ఇంటర్నెట్ సేవలు పూర్తిగా నిలిచిపోవడంతో ఉద్యోగులు, వ్యాపారులు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు.డిజిటల్ సేవల వినియోగం పెరిగిన ప్రస్తుత పరిస్థితుల్లో బ్యాంకింగ్ లావాదేవీలు, ఆన్‌లైన్ చెల్లింపులు, ప్రభుత్వ సేవలు, విద్యా అవసరాల కోసం ఇంటర్నెట్‌పై ఆధారపడే ప్రజలకు ఈ సమస్య తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. పలుమార్లు కాల్ చేసినా సిగ్నల్ అందకపోవడం, ఇంటర్నెట్ పూర్తిగా నిలిచిపోవడంతో వినియోగదారులు ఇతర నెట్‌వర్క్‌లను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బీఎస్ఎన్ఎల్ టవర్‌లో నెలకొన్న సాంకేతిక సమస్యలను గుర్తించి, మొబైల్, ఇంటర్నెట్ సేవలను పునరుద్ధరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం

ధర్మపురి,ప్రభాతవార్త



జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పైడి మారుతి మాట్లాడుతూ సమాజానికి వైద్యులు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అలాగే పోస్టల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పోస్టల్ అధికారులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు జనార్ధన్ సిందే,అప్పాల రాజలింగు,డా.ఇందారపు రామకృష్ణ, రాపర్తి నర్సయ్య, రవి,సర్జారావు,మెరుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సభర్డినేట్ పైడిపల్లి రాజన్నకు ఘనమైన వీడ్కోలు

ఓదెల,ప్రభాతవార్త:ఓదెల మండలం దాసరి పద్మా హన్మయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కనగర్తి జెలో ఆఫీస్ సభర్డినేట్ గా 40 ఏళ్ల సర్వీసు అనంతరం బుధవారం పదవీ విరమణ పొందారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశం లో స్థానిక పాలక వర్గం, మాజీ జడ్పిటిసి గంట రాములు యాదవ్ మాట్లాడుతూ తాను ఎంపీపీ గా ఉన్న కాలం లో తనతో ఉన్న అనుభవాన్ని అనుబంధాన్ని గుర్తు చేస్తూ ఆయన సేవలను కొనియాడారు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం లో పాల్గొని మండలం లో వారి చిన్న తనం లో ఆయన చేసిన సహాయ సహకారలు గుర్తు చేస్తూ కొనియాడారు,ఎం ఈ ఓ వై రమేష్ మాట్లాడుతూ రాజన్న నోట్లో నాలుక లాగా మెదిలిన మనిషి అని అలాంటి రాజన్న పదవీ విరమణ పొందడం కొంత బాధిస్తుంది అని ఐనా తన మిగతా జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని కోరుతూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు గ్రామస్తుల మధ్య గణమైన వీడ్కోలు తెలుపుతూ రాజన్న ను వారి ఇంటి దాకా సాగనంపి వీడ్కోలు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చొప్పరి సంధ్యారాణి కుమార్ స్థానిక పాలకవర్గం వివిధ పార్టీల నాయకులు అధికారులు గ్రామ ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



ఎట్లుండే తెలంగాణ..ఎండిపోయిన గోదావరిపై హరీష్ రావు పరిశీలన

-ఒకప్పుడు కాళేశ్వరం నీటితో నిండుకుండ

-కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన హరీష్ రావు

గోదావరిఖని ,ప్రభాతవార్త:

రాష్ట్రంలో గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో నీటి పరిస్థితులు మరోసారి రాజకీయ చర్చకు దారితీశాయి. ఒకప్పుడు ఉప్పొంగి ప్రవహించే గోదావరి, ప్రస్తుత కాలంలో కొన్ని ప్రాంతాల్లో ఎండిపోయిన దృశ్యాలు స్థానికులను కలవరపెడుతున్నాయి. ఇదే నేపథ్యంలో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు గోదావరి పరివాహక ప్రాంతాన్ని బుధవారం అటువైపుగా వెళుతూ పరిశీలించారు.స్థల పరిశీలనలో భాగంగా ఆయన ఎండిపోయిన నది భాగాలను చూపిస్తూ,"ఇది ఎట్లుండే తెలంగాణ .. ఎట్లా అయిపోయా" అంటూ వ్యాఖ్యానించారు. హరీష్ రావు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకం వల్ల ఎండిపోయిన ప్రాంతాలకు కూడా నీటి ప్రవాహం చేరిందని, అదే ఇప్పుడు రాష్ట్రంలో సాగు, తాగునీటి అవసరాలకు ఉపయోగపడుతోందని తెలిపారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. నీటి నిర్వహణలో నిరక్ష్య్లా కారణంగా మళ్లీ కొన్ని ప్రాంతాలు



ఎండబారుతున్నాయని ఆరోపించారు. మరోవైపు, అధికార కాంగ్రెస్ వర్గాలు మాత్రం నీటి నిర్వహణ, వర్షాభావ పరిస్థితులు, ప్రాజెక్టుల నిర్వహణ లోపాలు వంటి అంశాలపై వేర్వేరు వివరణలు ఇస్తున్నాయి. సహజ వర్షపాతం తగ్గడం, ఉపనదుల ప్రవాహంలో మార్పులు కూడా గోదావరి స్థితిపై ప్రభావం చూపుతున్నాయని వారు పేర్కొంటున్నారు.ఇక స్థానికంగా రైతులు మాత్రం గోదావరి నీటి లభ్యతపై స్పష్టమైన, స్థిరమైన విధానం అవసరమని అభిప్రాయపడుతున్నారు. ఒకవైపు ఎండిపోతున్న నది భాగాలు, మరోవైపు ప్రాజెక్టుల ద్వారా వచ్చే నీటి ప్రవాహం మధ్య వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తోందని వారు చెబుతున్నారు.మొత్తానికి గోదావరి నది పరివాహక పరిస్థితులు మరోసారి రాజకీయ విమర్శలకు కేంద్రంగా మారాయి. నీటి వనరుల వినియోగం, ప్రాజెక్టుల ప్రభావం, సహజ ప్రవాహం మధ్య సమతుల్యం ఎలా సాధించాలన్నదే ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది.

కస్తూర్బా పాఠశాలలలో మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో చేపడుతున్న మరమ్మత్తు (సివిల్) పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ తో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలల్లో విద్యార్థినులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఇప్పటికే 7 కస్తూర్బా పాఠశాలల్లో మరమ్మత్తు పనులు పూర్తయ్యాయని, మిగిలిన 7 పాఠశాలల్లో



జరుగుతున్న పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు.పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థినులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మరమ్మత్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము, జిల్లా ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్లు, విద్యాశాఖ కోఆర్డినేటర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

తండాలో జిపి భవనం ప్రారంభం

సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని లంబాడితండ గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ప్రారంభించారు. అనంతరం ఎన్ఆర్ఈజీఎస్ రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా విప్పు విజయ రమణారావు మాట్లాడుతూ లంబాడి తండా గ్రామానికి 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనాని ఈరోజు ప్రారంభించుకోవడం జరిగిందని అదేవిధంగా అంతర్గత సిసి రోడ్లు కు శంకుస్థాపన చేశామని గ్రామాల సమగ్ర అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై వివరించారు అలాగే తండవాసులు కోరిన మేరకు ఈ తండాను మల్లికార్జున తండాగా ఎప్పటికీ పిలవాలని అన్నారు ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ పునర్ నిర్మాణానికి



15 కోట్ల రూపాయలు మంజూరు చేశామని భక్తుల సౌకర్యం కోసం 20 కాటేజ్ రూమ్స్ నిర్మాణ పనులు చేపట్టడానికి త్వరలో శంకుస్థాపన చేస్తామని అన్నారుఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుగులోత్ నిమ్మ నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పిట్టల రవికుమార్ పలు గ్రామాల సర్పంచ్ లు తంగేళ్ల నరసింహారెడ్డి రాగిడి మంగా శ్రీనివాస్ ఆవాల ప్రసాద్, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు. పడాల రాజు పుప్పాల శంకర్ , కుంచం మల్లయ్య, నీర్ల శ్రీనివాస్ చొప్పరి రాజయ్య బైరి రవి ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు రెడ్డి రజనీకాంత్ ఉప సర్పంచ్ గుగులోత్ లింగేష్, గుగులోత్ పర్వ, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల సేవలు మానవాళికి అమూల్యం

ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా

సిమ్స్‌లో వైద్యులకు ఘన సన్మానం

గోదావరిఖని ,ప్రభాతవార్త:



అనారోగ్యంతో బాధపడుతున్న వారికి పునర్జన్మ ప్రసాదించే వైద్యుల సేవలు మానవాళికి ఎనలేనివని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సిమ్స్ మెడికల్ కళాశాల యాజమాన్యం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని వైద్యులను ఘనంగా సన్మానించారు.కార్యక్రమాన్ని కేక్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే, వైద్యులకు జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సమాజ ఆరోగ్య పరిరక్షణలో విశేష సేవలు అందిస్తున్న వైద్యులకు శాలువాలు కప్పి సత్కరించి, వారి అంకితభావాన్ని కొనియాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, వృత్తిని సేవగా భావించి పగలు, రాత్రి తేడా లేకుండా ప్రజల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో వైద్యులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అందించిన సేవలను దేశం ఎన్నటికీ మరువదని పేర్కొన్నారు.అనంతరం మెడికల్ విద్యార్థులతో ఎమ్మెల్యే ముచ్చటించి వారి చదువు, భవిష్యత్ లక్ష్యాల గురించి తెలుసుకున్నారు. వైద్య విద్యలో నైపుణ్యంతో పాటు మానవీయ విలువలు కూడా అలవర్చుకోవాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే వైద్యులుగా ఎదగాలని సూచించారు.వైద్య వృత్తి సమాజంలో అత్యంత గౌరవప్రదమైనదని, ప్రజల ఆరోగ్య సంరక్షణలో వైద్యులు పోషిస్తున్న పాత్ర అమూల్యమని పేర్కొంటూ, జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులందరికీ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శుభాకాంక్షలు తెలిపారు.



పెద్దపల్లిలో మాజీ మంత్రులు హరీష్ రావు, కొప్పుల ఈశ్వర్‌కు బీఆర్ఎస్ శ్రేణుల ఘన స్వాగతం

⊙పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తరలివచ్చిన వందలాది మంది నాయకులు

⊙పెద్దపల్లి బస్టాండ్ చౌరస్తా వద్ద పూలమాలలు, శాలువాలతో ఘన సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మాజీ మంత్రులు హరీష్ రావు, కొప్పుల ఈశ్వర్ కు పెద్దపల్లిలో బీ ఆర్ ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. బుధవారం మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా కరీంనగర్, పెద్దపల్లి మీదుగా వెళ్తున్న మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు పెద్దపల్లి బస్టాండ్ చౌరస్తా వద్ద పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆరఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వందలాది మంది నాయకులు, కార్యకర్తలు హరీష్ రావు, కొప్పుల ఈశ్వర్ కు పూలమాలలు, శాలువాలు, బొకేలతో ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి మనోహర్ రెడ్డి వారికి ఆత్మీయ స్వాగతం పలికి, కార్యక్రమానికి హాజరైన నాయకులు, కార్యకర్తలను ఒక్కొక్కరిని పరిచయం చేశారు. సుమారు 30 నిమిషాల పాటు పెద్దపల్లి బస్టాండ్ చౌరస్తా వద్దే ఉన్న హరీష్ రావు అక్కడికి వచ్చిన నాయకులు, కార్యకర్తల నుంచి శుభాకాంక్షలు స్వీకరిస్తూ, వారితో కలిసి ఆప్యాయంగా ఫోటోలు దిగారు. ప్రతి కార్యకర్తతో ఆత్మీయంగా మమేకమవుతూ పలకరించడం అక్కడి వారిలో తీవ్ర ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, నియోజకవర్గానికి చెందిన బీఆరఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ కౌన్సిలర్ లైసెట్టి బిక్షపతి, ముత్యం లక్ష్మణ్ గౌడ్, పడాల సతీష్ గౌడ్, పల్లె మధు, ఆకుల స్వామి వివేక్ పటేల్, జహీర్, కొయ్యడ సతీష్, ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆహార కల్తీపై కఠిన చర్యలు

సోయాచంక్స్ ఫ్యాక్టరీలో తనిఖీలు

755 కిలోల సోయా చంక్స్, 1600 కిలోల రఫ్ బ్రాన్ సీజ్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

రామడుగు మండలం దేశరాజుపల్లి గ్రామంలో ఉన్న మెగా ఇండస్ట్రీస్ ఫ్యాక్టరీపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ ఫ్యాక్టరీ లో సోయాచాంక్స్(మిల్ మేకర్)తయారీ,ప్యాకింగ్ చేస్తున్నారు.తనిఖీల సందర్భంగా మానవ వినియోగానికి ఉద్దేశించిన సోయాచంక్స్ (మిల్‌మేకర్) తయారీలో జంతువుల దాణాగా ఉపయోగించే రఫ్ బ్రాన్ కలుపుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఫ్యాక్టరీలో ఉన్న 755 కిలోల సోయా చంక్స్ తో పాటు తయారీలో వినియోగిస్తున్న 1600 కిలోల రఫ్ బ్రాన్‌ను సీజ్ చేశారు. అనంతరం సీజ్ చేసిన ఉత్పత్తుల నుంచి నమూనాలను సేకరించి నాణ్యత పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ప్రయోగశాలకు పంపించారు.ల్యాబ్ నివేదిక ఆధారంగా సంబంధిత చట్టాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హానికరమైన ఆహార పదార్థాల తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని అధికారులు హెచ్చరించారు.ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్ ఆర్ఎస్సై శ్రీకాంత్, ఫుడ్ సేఫ్టీ అధికారులు అంకిత్ రెడ్డి, రోహిత్ రెడ్డి, కానిస్టేబుల్ సాయి, శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (జూలై 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు,నిరసనలు, ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు నిర్వహించరదాని,నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

లైంగిక దాడి కేసులో నిందితుడికి మూడేళ్లు కఠిన కారాగార శిక్ష

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 2021లో నమోదైన ఒక మహిళా లైంగిక దాడి, బ్లాక్‌మెయిల్ కేసులో నిందితుడికి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ జగిత్యాల 1వ అదనపు జిల్లా అండ్ సెషన్స్ న్యాయమూర్తి జి.సునీత రవీంద్రారెడ్డి తీర్పు వెలువరించారు.శిక్షతో పాటు బాధితురాలికి నాలుగు లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది.కరీంనగర్‌కు చెందిన షేక్ ముజీబ్ అహ్మద్ అనే వ్యక్తి బాధితురాలితో పరిచయం పెంచుకుని,వివాహం చేసుకుంటానని నమ్మించి మోసానికి పాల్పడ్డాడు.ఆమెపై లైంగిక దాడికి పాల్పడటమే కాకుండా,పెద్ద మొత్తంలో డబ్బు, బంగారు నగలు గుంజాడని దర్యాప్తులో తేలింది. ఆ తర్వాత బాధితురాలి వ్యక్తిగత ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తానని బెదిరిస్తూ తీవ్రంగా బ్లాక్‌మెయిల్‌కు గురిచేశాడు.దీనిపై బాధితురాలు ఆశ్రయించడంతో కోరుట్ల పోలీసులు కేసు నమోదు చేశారు.అప్పటి కోరుట్ల ఇన్స్పెక్టర్ కె. రాజశేఖర్ రాజు కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి,సాంకేతిక,శాస్త్రీయ సాక్ష్యాలను సేకరించి న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో ప్రభుత్వ తరఫున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బిట్ల నర్సయ్య సమర్థవంతంగా వాదనలు వినిపించి నేరాన్ని నిరూపించారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష,బాధితురాలికి 4 లక్షల నష్టపరిహారం ఖరారు చేస్తూ తీర్పు చెప్పారు.ఈ తీర్పుపై జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్ స్పందిస్తూ,మహిళలపై మోసాలు, లైంగిక వేధింపులు,సోషల్ మీడియా ద్వారా బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వేధింపులకు గురయ్యే మహిళలు భయపడకుండా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని,బాధితులకు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని ఆయన భరోసా ఇచ్చారు.కేసును విజయవంతంగా దర్యాప్తు చేసిన పోలీస్ అధికారులను,ప్రాసిక్యూషన్ బృందాన్ని ఎస్పి అభినందించారు.

తుంగూర్ పద్మశాలి సేవా సంఘంనూతన కార్యవర్గం ఎన్నిక

బీర్‌పూర్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలో పద్మశాలి సంఘ నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యుల సమక్షంలో గతం లో పనిచేసిన పాలక వర్గాన్నే మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మిట్టపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఆడెపు వెంకటేష్, క్యాషియర్ గా ఆడెపు మల్లేషులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ సంఘ సభ్యులకు అందుబాటులో ఉంటూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. తమ ఎన్నికకు సహకరించిన సభ్యులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

వైద్య రంగంలో 44 సంవత్సరాల ఉత్తమ సేవలకు సుంక నారాయణకు ఘన సన్మానం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



వైద్య రంగంలో 44 సంవత్సరాల ఉత్తమ సేవలకు సుంక నారాయణకు ఘన సన్మానం చేసారు. నేషనల్ యూత్ ప్రాజెక్ట్ (ఎన్ వై పి) తెలంగాణ శాఖ అధ్యక్షుడు కన్నెవేని యాదవరాజు ఆధ్వర్యంలో బుధవారం ఈ కార్యక్రమం జరిగింది. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నేషనల్ యూత్ ప్రాజెక్ట్, నిఫా తెలంగాణ శాఖ సంయుక్తంగా ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు మల్లయ్య, డాక్టర్ మెరుగు శంకర్లింగం, న్యాయవాది జి వెంకటేష్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. నేషనల్ యూత్ ప్రాజెక్ట్ తెలంగాణ శాఖ అధ్యక్షుడు కన్నెవేని యాదవరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదట ఆక్యుపంక్చర్ డాక్టర్‌గా, మొదటి ఆసుపత్రి స్థాపించిన వ్యక్తిగా సుంక నారాయణ సేవలు మరువలేనివని కొనియాడారు. ముఖ్యంగా సత్తుపడిన నరాలను, పక్షపాత రోగులను, పోలియో, కీళ్ళనొప్పులు, మోకాళ్ళ నొప్పులు, అనేక దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేస్తూ ఎంతోమంది బీద, సాదా, మధ్యతరగతి రోగుల ఆశాదీపంగా వెలుగొందారని అభినందించారు. కేవలం డబ్బే ముఖ్యం కాదని, ఒకరి ప్రాణాలను కాపాడటమే కర్తవ్యంగా సుంక నారాయణ పనిచేశారని పేర్కొన్నారు. గతంలో వీరి సేవలను గుర్తించి ఒక సంస్థ ఆక్యుపంక్చర్ వైద్య రత్నా అవార్డు ప్రదానం చేసిందని, 2013లో కొలంబో శ్రీలంకలో బంగారు పతకాన్ని కూడా ప్రదానం చేసినట్లు గుర్తుచేశారు. సామాన్య ప్రజల సేవకుడిగా, ఆపదలో ఉన్న రోగుల ఆశాదీపంగా ఉన్న సుంక నారాయణ అందరికీ ఆదర్శమని కొనియాడారు.

విద్యార్థులు విద్యపై దృష్టి పెట్టాలి

ఉన్నత లక్ష్యాలు సాధించాలి..

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలను జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బొప్పాటి నారాయణ బుధవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని బోధన, బోధనేతర కార్యకలాపాలు, విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, రికార్డులను పరిశీలించి అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. సమాజంలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ, ప్రతి విద్యార్థి అలాంటి అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు చదువుపై పూర్తి స్థాయిలో శ్రద్ధ కనబరిచి, క్రమశిక్షణతో కృషి చేస్తే ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలను సాధించవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు, అధ్యాపకుల ఆశయాలను నెరవేర్చేలా లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల అడ్మిషన్లు, ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లాలో మంచి గుర్తింపు సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి. గోపాల్, అధ్యాపక బృందాన్ని ప్రత్యేకంగా అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి. గోపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలతో ఘనంగా 78వ చార్టర్డ్ అకౌంటెంట్స్ దినోత్సవ వేడుకలు

ఇకాయ్ కరీంనగర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మారథాన్, రక్తదానం, ఆరోగ్య శిబిరం, కుటుంబ సమ్మేళనం

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



78వ చార్టర్డ్ అకౌంటెంట్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇకాయ్ కరీంనగర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మారథాన్, మొక్కలు నాటడం, రక్తదాన శిబిరం, ఉచిత ఆరోగ్య పరీక్షలు, కుటుంబ సమ్మేళనం, సాంస్కృతిక కార్యక్రమాలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రాంచ్ చైర్మన్ సీఏ వనపట్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, చార్టర్డ్ అకౌంటెంట్లు ఆర్థిక సేవలతో పాటు సమాజ సేవ, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య అవగాహన కార్యక్రమాల్లోనూ ముందుంటున్నారని తెలిపారు. ఉత్తర తెలంగాణలో సభ్యులు, విద్యార్థులకు నాణ్యమైన సేవలు అందించేందుకు ఇకాయ్ కరీంనగర్ బ్రాంచ్ నిరంతరం కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమాల విజయవంతానికి సహకరించిన ఉపాధ్యక్షులు సీఏ బెక్కంటి అజయ్ కుమార్, కార్యదర్శి సీఏ మార్గం శ్యాంసుందర్, కోశాధికారి సీఏ కరుకూరి మల్లేశం, సికాసా చైర్మన్ సీఏ గండేశ్రీ శ్రీనివాస్, మేనేజింగ్ కమిటీ సభ్యులు, మాజీ అధ్యక్షులు, సభ్యులు, విద్యార్థులు, బ్రాంచ్ సిబ్బంది, స్పాన్సర్లు మరియు కుటుంబ సభ్యులందరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

అర్జీ 3, ఏపీఏ లో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను వెల్లడించిన జిఎంలు

రామగిరి ప్రభాతవార్త సింగరేణి అర్జీ3 డివిజన్‌లోని ఓసీపీ1, ఓసీపీ2 గనులలో జూన్ నెలలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాయని అర్జీ3 జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ తెలిపారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.ఓసీపీ1లో జూన్ నెలకు నిర్దేశించిన 0.45 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 1.10 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించిందని అలాగే ఓసీపీ2 లో 2.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.24 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి, డివిజన్లో 136 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. అధికారులు, కార్మికులు సమష్టిగా కృషి చేయడం వల్ల ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఆయన అన్నారు.అదే విధంగా, ఏపీఏ డివిజన్‌లోని అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు కూడా జూన్ నెలలో నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించింది. ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ, 15,400 టన్నుల లక్ష్యానికి గాను 20,228 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి, 131 శాతం పురోగతి నమోదు చేసినట్లు తెలిపారు.

ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై బీఎల్ఓలకు సమగ్ర శిక్షణ

కొడిమ్యాల, ప్రభాతవార్త:



భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ఎస్ఐఆర్-2026 ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు మండలంలోని బూత్ లెవల్ అధికారులు, సూపర్‌వైజర్లకు తహసీల్దార్ కార్యాలయంలో సమగ్ర శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ శంకర్ బీఎల్ఓలకు ప్రత్యేక అవగాహన కల్పించారు. తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేయడం, ప్రతి ఓటరుతో ఫారాలను పూర్తిగా నింపించి తిరిగి స్వీకరించడం, అనంతరం బిఎల్ఓ యాప్ ద్వారా ఆ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానాన్ని దశలవారీగా వివరించారు. శిక్షణలో ఫారాల పరిశీలన, వివరాల ధృవీకరణ, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు-చేర్పులు, ఓటరు జాబితా ఖచ్చితత్వం కోసం అనుసరించాల్సిన వివిధవిధానాలపై కూడా అధికారులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్ డి. నరేష్, మండలంలోని బీఎల్ఓలు, సూపర్‌వైజర్లు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడి విద్యార్థులకు ఉచిత స్కూల్ డ్రెస్సులు పంపిణీ

గ్రామ సర్పంచ్ బనక సతీష్



బీర్‌పూర్ ప్రభాత వార్త.జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం మంగెల గ్రామంలోని అంగన్‌వాడీ పాఠశాల విద్యార్థులకు స్కూల్ డ్రెస్సుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బనక సతీష్ చేతుల మీదుగావిద్యార్థులకు ఈ దుస్తులను అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం అందిస్తున్న నిరంతర సహకారంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించబడిందనీ తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి తల్లిదండ్రులూ తమ పిల్లలను ప్రభుత్వ, అంగన్వాడి పాఠశాలల్లోనే చేర్పించాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా నేడు ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల వికాసానికి అవసరమైన అనేక అద్భుతమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్యార్థుల విద్యాభ్యాసానికి చేదోడుగా నిలిచేందుకు ప్రభుత్వం అందిస్తున్న 21 రకాల వస్తువులతో కూడిన కిట్లను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి అందిస్తున్న ఇటువంటి ఉన్నతమైన విద్యా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, మంగేల ప్రభుత్వ పాఠశాలను అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు తాము నిరంతరం కృషి చేస్తున్నామని సర్పంచ్ వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బనక సతీష్, స్థానిక అంగన్‌వాడీ టీచర్ , గ్రామ పంచాయతీ సెక్రటరీ వినోద్ , మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్టీపీసీలో జాతీయ వైద్యుల దినోత్సవం

వైద్యుల సేవలు సమాజానికి అమూల్యం

గోదావరిఖని, ప్రభాతవార్త:



జాతీయ వైద్యుల దినోత్సవాన్ని బుధవారం ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ప్రాజెక్టుల ధన్వంతరి ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది "ముఖానికి మాస్క్ వెనుక... వైద్యులకు అండగా ఎవరు?" అనే అంశంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ ప్రాజెక్టు ముఖ్య మహాప్రబంధకుడు (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) ముకుల్ రాయ్ ముఖ్య అతిథిగా, రామగుండం ప్రాజెక్టు మహాప్రబంధకుడు (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) మనీష్ అగర్వాల్ గౌరవ అతిథిగా, రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సీనియర్ రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కృపా ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, దీప్తి మహిళా సమితి ప్రతినిధులు, గుర్తింపు పొందిన కార్మిక సంఘాలు, ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. కార్యక్రమాన్ని మొక్కలు నాటడం ద్వారా ప్రారంభించారు. అనంతరం ప్రధాన వైద్యాధికారి స్వాగత ప్రసంగం చేశారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రముఖ వైద్యుడు డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజ ఆరోగ్య పరిరక్షణలో వైద్యులు అందిస్తున్న నిస్వార్థ సేవలను కొనియాడుతూ ప్రత్యేక వీడియోను ప్రదర్శించారు. అనంతరం విచ్చేసిన మానసిక వైద్య నిపుణుడు ఒత్తిడి నిర్వహణ, మానసిక ఆరోగ్య పరిరక్షణ, వైద్యులు తమ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. చివరగా వైద్యుల కోసం నిర్వహించిన వినోదాత్మక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సమాజానికి అంకితభావంతో సేవలందిస్తున్న వైద్యుల సేవలను గుర్తించి వారికి కృతజ్ఞతలు తెలిపేందుకు ఈ కార్యక్రమం వేదికగా నిలిచింది.

12వ వేతన కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలి

బీఎంఎస్ డిమాండ్.. నల్ల బ్యాడ్జీలతో నిరసన

గోదావరిఖని ,ప్రభాతవార్త:

బొగ్గు గని కార్మికుల 12వ వేతన కమిటీని వెంటనే ఏర్పాటు చేసి



నోటిఫికేషన్ విడుదల చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం రామగుండం ఏరియా-1 వర్క్‌షాప్‌లో బీఎంఎస్ ఆధ్వర్యంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసి యాజమాన్యానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని విద్యుత్ సంస్థలు సింగరేణికి విద్యుత్, బొగ్గు సరఫరాలకు సంబంధించి చెల్లించాల్సిన సుమారు రూ.56 వేల కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. నిధుల కొరత కారణంగా గనుల్లో యంత్రాలు, పరికరాల కొనుగోలు, మరమ్మతులు, ఆధునిక సాంకేతిక పరికరాల సమీకరణ వంటి కీలక పనులు ప్రభావితమవుతున్నాయని అన్నారు. కార్మికుల వారసులకు ఉద్యోగాల కల్పన కోసం నిర్వహించే కార్పొరేట్ వైద్య బోర్డును నిలిపివేయడంతో అనేక మంది అభ్యర్థులు ఎదురుచూస్తున్నారని, దానిని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కొత్త ఉద్యోగాల పేరుతో సింగరేణి నిధులతో సమావేశాలు నిర్వహించడం సంస్థపై అదనపు ఆర్థిక భారం మోపుతోందని విమర్శించారు. కార్యక్రమంలో తుమ్మ గట్టయ్య, దిశెట్టి అంజయ్య, కొప్పుల సత్యనారాయణ, కటకం సురేష్‌తో పాటు పలువురు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలను కాపాడే వైద్యులు దేవుడితో సమానం

వైద్యులు, చార్టెడ్ అకౌంటెంట్లకు లయన్స్ క్లబ్ ఘన సన్మానం

గోదావరిఖని ,ప్రభాతవార్త:



సమాజానికి విశిష్ట సేవలు అందిస్తున్న వైద్యులు, చార్టెడ్ అకౌంటెంట్లను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రామగుండం లయన్స్ క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం లయన్స్ భవన్‌లో నిర్వహించిన డాక్టర్స్ డే మరియు చార్టెడ్ అకౌంటెంట్స్ డే వేడుకల్లో పలువురు వైద్యులు, చార్టెడ్ అకౌంటెంట్లను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలను కాపాడే వైద్యులను దేవుడితో సమానంగా భావిస్తారని, అందుకే 'వైద్యో నారాయణో హరి' అని పేర్కొంటారని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో చార్టెడ్ అకౌంటెంట్ల సేవలు కూడా ఎంతో కీలకమని కొనియాడారు. లయన్స్ క్లబ్ ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ లయన్ మనిషా అగర్వాల్, కార్యదర్శి కజాంపురం జయప్రద, కోశాధికారి వడ్లకొండ ఉమారాణి, జోన్ చైర్మన్ తానిపర్తి విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హిమబిందు సింగ్‌తో పాటు డాక్టర్ కృపాభాయి, డాక్టర్ శ్రీలత, డాక్టర్ హర్షిణి, డాక్టర్ కజాంపురం సహజలను సన్మానించారు. అలాగే చార్టెడ్ అకౌంటెంట్లు దాసరి సంజన, నాగుల శిరీషలను కూడా ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ లయన్స్ సభ్యులు మేడిశెట్టి గంగాధర్, బంక రామస్వామి, కజాంపురం రాజేందర్, తిలక్ చక్రవర్తి, సారయ్య, ఎల్లప్ప, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో మహిళా మృతి

చందుర్తి / ప్రభాతవార్త

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన మొకినపల్లి పద్మ (45)అనే మహిళ బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. పద్మకు బుధవారం ఉదయం ఛాతీలో తీవ్రమైన నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. ఆలస్యం చేయకుండా ఆమెను హుటాహుటిన వేములవాడలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తుండగానే ఆమె ఒక్కసారిగా కుప్పకూలి ప్రాణాలు విడిచారు. కళ్లముందే ఆరోగ్యంగా ఉన్న మనిషి గుండెపోటుతో మరణించడంతో భర్త ఆనందం, కుమారుడు బోరున రోదిస్తున్నారు. పద్మ అకాల మరణంతో ఎన్గల్ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

పోలీసులు విధించే జరిమానాలు శిక్ష కోసం కాదు ప్రాణాలు కాపాడే బాధ్యతలో భాగం

ట్రాఫిక్ సీఐ బి శ్రీనివాస్

పెద్దపల్లి, ప్రభాతవార్త: పోలీసులు విధించే జరిమానాలు శిక్ష కోసం కాదని, ప్రయాణికుల ప్రాణాలు కాపాడే బాధ్యతలో భాగమని పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ బి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లను, ప్రయాణికులను ఉద్దేశించి ట్రాఫిక్ సీఐ బి శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి సమాజంలో రోడ్డు ప్రమాదాలు ప్రధాన సమస్యగా మారాయని, ప్రతిరోజు వేలాదిమంది ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలలో తీవ్రమైన గాయాల వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని వివరించారు. ఒక చిన్న నిరక్ష్యం వల్ల కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, పిల్లలు తల్లిదండ్రులను కోల్పోయి జీవితాంతం విషాదంలో మునిగిపోతున్నారని తెలిపారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్, హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని, కేవలం వాహనం నడిపే వ్యక్తి మాత్రమే కాదు వెనుక కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కావేటి రాజగోపాల్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, ప్రజా ఫ్రంట్ నాయకులు గుమ్మడి కొమరయ్య, గడ్డం సాయి పాల్గొన్నారు.

నిరుపేద యువతి వివాహానికి తంజీమ్ అండ

– వివాహ సామగ్రి అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త:



మానవతా విలువలకు ప్రతీకగా రామగుండం ముస్లిం ఫ్రెండ్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ (తంజీమ్) సభ్యులు మరోసారి సేవాభావాన్ని చాటుకున్నారు. ముబారక్ నగర్ అంబేద్కర్ నగర్ ప్రాంతంలో, మస్జిద్ ఏ రాబియా సమీపంలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన యువతి వివాహానికి ఆర్గనైజేషన్ తరఫున అవసరమైన సామగ్రిని అందజేశారు. యువతి వివాహం రాబోతోందని సమాచారం స్థానిక బంధువుల ద్వారా తంజీమ్ సభ్యుల దృష్టికి రాగా, వెంటనే స్పందించిన సభ్యులు కుటుంబాన్ని స్వయంగా కలిశారు. అనంతరం వివాహానికి అవసరమైన స్టీల్ పాత్రలు, సిల్వర్ గంజులు తదితర గృహోపకరణాలను భాగస్వామ్యంగా అందజేశారు. ఈ సందర్భంగా తంజీమ్ సభ్యుల సేవా భావాన్ని స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో తంజీమ్ అధ్యక్షులు మొహమ్మద్ హఫీజుద్దీన్, జాయింట్ సెక్రటరీ జావీద్ (నవాబ్ ఖురేషి), రామగుండం జామా మస్జిద్ జనరల్ సెక్రటరీ నసీర్, సభ్యులు మొహమ్మద్ ఖమ్రుద్దీన్, మోలానా అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను వెల్ఫేర్ బోర్డు ద్వారానే అమలు చేయాలి

జీవో నెం.12 రద్దు చేసి ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగింతలు నిలిపివేయాలని డిమాండ్

పెండింగ్ క్లెయిమ్స్ విడుదలతో పాటు సహజ మరణ పరిహారాన్ని రూ.5 లక్షలకు పెంచాలని విజ్ఞప్తి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు

గోదావరిఖని ,ప్రభాతవార్త: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించకుండా రాష్ట్ర ప్రభుత్వమే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అమలు చేయాలని రామగుండం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం రామగుండం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 1996 కేంద్ర భవన నిర్మాణ కార్మికుల చట్టం ప్రకారం వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేసి, ఆ కమిటీ నిర్ణయాల మేరకే సెస్ నిధులను ఖర్చు చేయాలని పేర్కొన్నారు. అయితే అడ్వైజరీ కమిటీని నియమించకుండా ప్రభుత్వం గుర్తింపు లేని ఇన్సూరెన్స్ కంపెనీలకు సంక్షేమ పథకాలను అప్పగించడం వల్ల పేద కార్మికులు నష్టపోతున్నారని ఆరోపించారు. సీహెచ్‌సీ సంస్థకు రూ.750 కోట్లకు పైగా విలువైన ఆరోగ్య పరీక్షల బాధ్యతలు అప్పగించడం ద్వారా వెల్ఫేర్ బోర్డు నిధులు దుర్వినియోగం అయ్యాయని విమర్శించారు. ఇన్సూరెన్స్ కంపెనీలకు అనుమతి కల్పించిన జీవో నెం.12ను వెంటనే రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న సంక్షేమ క్లెయిమ్‌లను తక్షణమే మంజూరు చేయాలని కోరారు. సహజ మరణ పరిహారాన్ని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాలని, 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు నెలకు రూ.6 వేల పెన్షన్ ఇవ్వాలని, పిల్లలకు స్కాలర్‌షిప్‌లు, గృహవసతి, కార్మిక అడ్డాల్లో మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే 2009 నుంచి పునరుద్ధరణ కోసం ఎదురుచూస్తున్న 13 లక్షలకు పైగా లేబర్ కార్డులను యుద్ధ ప్రాతిపదికన రెన్యూవల్ చేయాలని, ఇళ్లు లేని భవన నిర్మాణ కార్మికులకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, గత ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మోటార్ సైకిళ్లు అందించాలని, అర్హులైన కార్మికులకు నమోదు చేసిన 15 రోజుల్లోపు లేబర్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా అధ్యక్షుడు టి. మల్లేష్, రామగుండం ప్రధాన కార్యదర్శి గుండు కనకయ్య, నాయకులు గౌరక్క, గారి శ్రీనివాస్, అంకమ్మ రాజు, గట్టు భీమయ్య, కె. శ్రీనివాస్, ఎస్‌కే అబీబు తదితరులు పాల్గొన్నారు.



టి పీఎస్ కోసం భూమి తక్కువ ఉందన్నారు

పరిష్కారం వెతకలేదు! కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోకుండానే తెలంగాణ పబ్లిక్ స్కూల్ తరలించేందుకు ప్రయత్నం

ఆత్మకూరు : ప్రభాతవార్త, జూలై 1

తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి నీరుకుళ్ల గ్రామంలో తగినంత భూమి లేదని అన్నారు కానీ పరిష్కారం వెతకలేదు. అయితే భూభారతి రికార్డుల ప్రకారం సర్వే నంబర్-5లో 4 ఎకరాల 7 గుంటల ప్రభుత్వ భూమి నమోదై ఉండగా, ప్రస్తుతం ఆ భూమి కబ్జాకు గురైందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని పాఠశాల నిర్మాణానికి వినియోగించే అవకాశాలను అధికారులు ఎందుకు



పరిశీలించలేదనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి. నీరుకుళ్లకు మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను అదే గ్రామంలో నిర్మించాలని, ప్రభుత్వ భూమిపై ఉన్న కబ్జాలను తొలగించి విద్యా అవసరాలకు వినియోగించాలని మూడు గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

దశదిన కర్మలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు.

.నడికూడ, జూలై 1(ప్రభత వార్త):

నడికూడ మండలానికి చెందిన మాజీ సర్పంచ్ ఊర రవీందర్రావు ధర్మపత్ని ఊర నిర్మల ఇటీవల కన్నుమూశారు. వారి దశదిన కర్మ కార్యక్రమం స్వగృహంలో నిర్వహించారు. ఈ కర్మకాండలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని నిర్మల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రవీందర్రావుని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పరకాల మండల పార్టీ అధ్యక్షులు చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మాదారం సొసైటీ చైర్మన్ మల్లెల లింగమూర్తి, బీఆర్ఎస్ నడికూడ మండల ప్రధాన కార్యదర్శి



నందికొండ గణపతి రెడ్డి, నడికూడ మండల మాజీ వైస్ ఎంపీపీ చందా కుమార్, బీఆర్ఎస్ నడికూడ మండల అధికార ప్రతినిధి లింగాల తిరుపతి, నడికూడ మండల సమన్వయ కమిటీ సభ్యులు భీమిడి నాగిరెడ్డి, నందికొండ జైపాల్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు సంఘాని వేణు, బీఆర్ఎస్ నాయకులు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పదవి విరమణ చేసిన సెంట్రల్ బ్యాంక్ ఉద్యోగి మోదుంపల్లి ఆనందంకు ఘన సన్మానం

జులై 01, ప్రభాతవార్త , హన్మకొండ టౌన్

:సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హనుమకొండ నక్కలగట్ట బ్రాంచ్ ఉద్యోగి మోదుంపల్లి ఆనందం ఉద్యోగ విరమణ సందర్భంగా బ్యాంకు ఉద్యోగులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నక్కలగట్ట బ్రాంచ్ మేనేజర్ జి.రమేష్ మాట్లాడుతూ పదవీ విరమణ చేస్తున్న సబ్ స్టాఫ్ 26 సంవత్సరాలు బ్యాంకు సేవలు అందించిన సీనియర్ ఉద్యోగి మోదుంపల్లి ఆనందం సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంస్థలో పనిచేసి సంస్థకు మంచిపేరు, సేవలు అందించారు అని అన్నారు. అనంతరం మోదుంపల్లి ఆనందంకు పూలదండలు, శాలువాలతో ఘనంగా సన్మానించి నిత్య జీవితంలో



ఉపయోగపడే బహుమతితో వీడ్కోలు పలకాలి. ఆయనకు ఎప్పటికీ ఒక మరపురాని అనుభూతిగా మిగిలిపోయే విధంగా ఒక్కొక్కరిగా అందరూ కరచాలనం చేసి మిగిలిన శేషు జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నక్కలగట్ట బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్, స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి

ఎల్లారెడ్డిపేట, జూలై 01,ప్రభాత వార్త

దీర్ఘకాలిక ఆదాయం సమకూరే ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో 18 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మొక్కలు నాటారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పంటల వైవిధ్యం, ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సులు నిర్వహించామని తెలిపారు. అలాగే రైతు వేదికలు, పీఏసీ ఎస్ లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగుతో దీర్ఘ కాలం పాటు ఆదాయం సమకూరుతుందని వివరించారు. జిల్లాకు సరిహద్దులోని సిద్దిపేట జిల్లాలో నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ అందుబాటులోకి వచ్చిందని వెల్లడించారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేసేందుకు రైతులు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. వెయ్యిపైగా ఎకరాల్లో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కు వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సహకార శాఖ, డ్రిప్, మొక్కలు పంపిణీ చేసే కంపెనీలు సంయుక్తంగా ఏర్పాట్లు చేస్తున్నాయని తెలిపారు. బుధవారం జిల్లాలోని ఎల్లారెడ్డిపేట, బోయినపల్లి, తంగళ్ళపల్లి, ఇల్లంతకుంట మండలాల్లో కలిపి 34 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటామని వెల్లడించారు. గొల్లపల్లిలో రైతు రాజేందర్ రెడ్డి 18 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటారాని తెలిపారు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో దృష్ట్యా రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటలు సాగు చేయాలని సూచించారు. జిల్లాలో ఎరువులకు కొరత లేదని స్పష్టం చేశారు. యూరియా కావలసిన రైతులు ఫెర్టిలైజర్ యాప్ లో తమ వివరాలు నమోదు చేసుకుని కొనుగోలు చేయాలని పిలుపు నిచ్చారు. రైతు వేదికలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద సహాయకులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని, వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, మండల ప్రత్యేక అధికారి అష్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై కేసు నమోదు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త

:: ఒక వ్యక్తిపై దాడి చేసిన సంఘటనలో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు తెలిపారు. వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పెరుకపల్లి గ్రామానికి చెందిన పోతనలేని బాలరాజు అనే వ్యక్తి పైన అదే గ్రామానికి చెందిన మాదం కుమారస్వామి, మాధవ్ అశోక్, అలాగే అతని స్నేహితుడి సాయంతో బాలరాజు పైన దాడి చేశారని తెలిపారు. గత సంవత్సరం నుండి బాలరాజుకు మరియు మాదం అశోక్ కుటుంబ సభ్యులకు ఉన్నటువంటి వ్యక్తిగత తగాదాలను దృష్టిలో ఉంచుకొని దాడి చేశారని అన్నారు. బాలరాజు భార్య పోతన వేణి రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం మాదం అశోక్, మాధవ్ కుమారస్వామి, మాధవ్ అశోక్ స్నేహితుడు ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మరొక వ్యక్తి పైన కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ రాజు తెలిపారు.

దమ్ములేని బస్సుల్లో దుమ్ము రేపుతున్న జనాలు



ముస్తాబాద్ ప్రభాత వార్త

:రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకం ప్రభుత్వ ఆదాయానికి గండిగా మారుతుంది.ఈ పథకం ద్వారా మహిళలకు ప్రతి నెల వేల కోట్ల రూపాయలను రవాణా సౌకర్యం కోసం వాడుతున్నారు.ఎలక్షన్ లో వేసిన చిన్న సెంటిమెంట్ ప్రభుత్వ ఆదాయానికి ఎంతో గండి,మహిళలు ఉచిత బస్ ప్రయాణాన్ని నూటికి నూరుశాతం వినియోగించుకుంటున్నారు.అనే దానికి ఉదాహరణలు కూరగాయలు కొనుగోలు చేయడానికి కూడా మహిళలు బస్ ను వినియోగిస్తున్నారంటే ఉచితం అంటే ఎంత విలువ తక్కువ అని అర్థమవుతుంది.ఏ బస్ చూసినా మహిళలతో కిటకిటలాడుతోంది.బస్ లో సీటు కోసం మహిళల దాడులు అంతా ఇంతా కాదు సినిమాలో మాదిరి ఫైటింగ్ దృశ్యాన్ని తలపిస్తున్నాయి.బస్ లో 90 శాతం మహిళలు వుంటే పురుషులు 10 శాతానికి తక్కువే ఉంటూన్నారు.అంటే 100 లో 10 మంది పురుషులు వుంటే 90 మంది మహిళలు ఉంటున్నారు.అవసరానికి మించి అనవసర ప్రయాణాలు,బస్టాండ్ లో,రోడ్ల పైన,వట్టణాల్లో,గ్రామాల్లో ఎక్కడ చూసినా,మహిళలే, వినియోగంలో ముందంజ,ఆదాయంలో వెనుకంజ రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో ఉంది అంటే ఈ పథకం అవసరమా అని కొందరు మేధావులు ప్రశ్నలు వేస్తున్నారు.

కుటుంబాన్ని పరామర్శ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఇల్లంతకుంట మండలం కేంద్రానికి చెందిన ఆవారు బాలయ్య భార్య గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యముతో మరణించగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బుధవారం పరామర్శించారు.కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు.కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు సిద్ధం వేణు,మధు,రమేష్, అనిల్ ఉన్నారు.

పోలీస్ స్టేషన్ ఎదుట మహిళల మధ్య ఘర్షణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల కేంద్రములో కుల సంఘం నిర్వహిస్తున్న చిట్టీ వ్యవహారంలో తలెత్తిన వివాదం బుధవారం పోలీస్ స్టేషన్ ముందే జరిగింది.ఇరువర్గాలను పోలీసులు స్టేషన్‌కు పిలిపించి సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేశారు.అయితే స్టేషన్‌లోనే మరోసారి వాగ్వాదం జరగడంతో వారిని బయటకు పంపించారు.అనంతరం స్టేషన్ ప్రధాన గేటు ఎదుటే మహిళలు దాచారం గ్రామానికి చెందిన కోనేటి లక్ష్మి పైన బెజ్జంకి గ్రామానికి చెందిన బండి సారవ్వ దాడి చేశారు.చెప్పులతో కొట్టుకున్నారు.ఈ ఘర్షణలో లక్ష్మి దుస్తులు చిరిగిపోయాయి.పోలీసులు వెంటనే జోక్యం చేసుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు.కోనేటి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు ఎస్ ఐ అశోక్ తెలిపారు.

తనయ చిల్డ్రన్ హాస్పిటల్ డాక్టర్లకు ఘన సన్మానం



సుబేదారి,జులై 01(ప్రభత వార్త):

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా హన్మకొండ సుబేదారిలోని తనయ చిల్డ్రన్ హాస్పిటల్ లో బుధవారం సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రసజ్ఞ రెడ్డి, డాక్టర్ అర్జున్ రెడ్డి,డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ నవీన్ లను సిబ్బంది, శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న డాక్టర్ల సేవలు అభినందనీయమని కొనియాడారు. సన్మానం అందుకున్న వైద్యులు మాట్లాడుతూ, రోగుల నమ్మకమే తమకు అసలైన బహుమతి అని, సిబ్బంది సహకారంతోనే ఈ సేవ సాధ్యమవుతోందని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకను ముగించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నర్సింగ్, పారామెడికల్ మరియు అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది పాల్గొన్నారు.